ప్రజాశక్తి

శనివారం 13 డిసెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

కేంద్ర బృందం పర్యటించినా..

ఫలితమేదీ?

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు కేంద్ర బృందం గత నెల 11, 12 తేదీలలో జిల్లాలో పర్యటించింది. కేంద్ర బృందం కొత్తపట్నం, నాగులుప్పలపాడు మండలాలలో మాత్రమే దెబ్బతిన్న పంటలను పరిశీలించింది. పశ్చిమ ప్రకాశంలో ప్రధానంగా మార్కాపురం, పెద్దారవీడు, పొదిలి, కొనకనమిట్ల, దొనకొండ, కురిచేడు, రాచర్ల, గిద్దలూరు, బేస్తవారపేట, పుల్లలచెరువు, యర్రగొండపాలెం, వెలిగండ్ల, హనుమంతునిపాడు మండలాలలోని రైతులు వేసిన పంటలు 90 శాతం దెబ్బతిన్నాయి. పశ్చిమ ప్రకాశంలోని మండలాలలోని రైతులు తీవ్రంగా నష్టపోతే, తూర్పు ప్రకాశంలోని కొత్తపట్నం, నాగులుప్పలపాడు మండలాలలో కేంద్ర బృందం పర్యటించటం పట్ల రైతులలో నిరసన వ్యక్తమైంది.

పరిహారంపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం

మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. నేటి వరకు నష్టపోయిన పంటలకు ఎంతమేర పరిహారం ఇస్తారనే విషయమై స్పష్టత లేదు. దీంతో పంటలు నష్టపోయిన రైతులు ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన పంటలకు పరిహారం ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వానికి అంచనాలు పంపించాం

- డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి

మొంథా తుపాన్ కారణంగా 12,605 హెక్టార్లల్లో రైతులు సాగు చేసిన పంటలు దెబ్బతిన్నాయి. మండల వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో ఎన్యూమరేషన్ చేసి పంట నష్టంపై కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదికలు పంపించాం. రాష్ట్ర ప్రభుత్వం పంటల నష్టంపై నిర్ణయం తీసుకున్న వెంటనే రైతుల ఖాతాలలో పరిహారం జమయ్యే అవకాశం ఉంది.

కౌలు రైతు ఆత్మహత్య 5లో

అంగన్‌వాడీల గర్జన

- హామీలు అమలు చేయకపోతే మరో ఉద్యమం

- నియంతలా వ్యవహరిస్తున్న పీడీని బదిలీ చేయాలి

- కలెక్టరేట్ వద్ద ధర్నా

ఒంగోలు కలెక్టరేట్ వద్ద నినదిస్తున్న అంగన్‌వాడీ మహిళలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయక నిర్లక్ష్యం వహిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి పడుతుందని పలువురు నేతలు ప్రభుత్వాన్ని ఘాటుగా హెచ్చరించారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం అంగన్‌వాడీలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు.

జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలతో కలెక్టరేట్ వెలుపల ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కనీస వేతనం అమలు చేయాలని, గ్రాడ్యూటీ అమలుతోపాటు పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, అంగన్‌వాడీల పట్ల నియంతగా వ్యవహరిస్తున్న ప్రకాశం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌ను బదిలీ చేయాలని, అంగన్‌వాడీ కార్యకర్తలు గర్జించారు. వేలాదిగా కార్యకర్తలు తరలిరావడంతో పోలీసులు కలెక్టరేట్ మధ్య గేటు మూసివేసి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు సత్యవతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బారావమ్మ మాట్లాడుతూ రెండేళ్ల క్రితం 42 రోజులపాటు నిరవధిక సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తామని నమ్మబలికి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం దాటవేత ధోరణితో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఆందోళన చేపట్టినప్పుడల్లా జీవోలు ఇస్తూ, కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వం డిసెంబర్ 20 లోపు గ్రాడ్యూటీ అమలు చేయకుంటే 20 అనంతరం మరో సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు. గత సమ్మెకాలంలో తాము పిలవకుండానే టెంటుల్లో పాల్గొన్న ముఖ్య మంత్రి చంద్రబాబు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, గుమ్మడి సంధ్యారాణి, జిల్లా మంత్రి డాక్టర్ డిఎస్ బివి స్వామి తాము అధికారంలోకి వచ్చాక సమస్యలు పరిష్కరిస్తామని,

3లో

రెండు రోడ్డు ప్రమాదాల్లో

ఐదుగురు మృతి

- కొబ్బరికాయ లోడ్‌తో వెళ్తున్న టాటా ఏస్ బోల్తా పడి ముగ్గురు - రెండు బైకులు ఢీకొని ఇద్దరు మృత్యువాత

ప్రజాశక్తి-భట్టిప్రోలు / కొల్లూరు

కొబ్బరికాయ లోడుతో వెళ్తున్న టాటా ఏస్ పంటకాలంలో బోల్తా పడి ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కొల్లూరు మండలానికి చెందిన లంక గ్రామాలలో కొబ్బరికాయలు టాటా ఏస్ వాహనంలో లోడ్ చేసుకొని చెరుకుపల్లికి బయలుదేరింది. ఈ క్రమంలో కొల్లూరు మండలం దోనేపూడి-కోటిపల్లి గ్రామాల మధ్యకు వచ్చేసరికి కొబ్బరికాయ లోడ్‌తో ఉన్న టాటా ఏస్ ముందు వెళుతున్న వాహనాన్ని తప్పించే క్రమంలో ఎదురుగా ద్విచక్ర వాహనం అడ్డు వచ్చింది. దీంతో ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి టాటా ఏస్ అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లి తిరగబడింది. కాలువలో బురద నీరు ఉండటంతో కొబ్బరికాయల లోడ్‌పై కూర్చున్న ముగ్గురు వ్యక్తులు బురదలో కూరుకుపోయి కొబ్బరికాయలు కింద నలిగిపోవటంతో మృతి చెంది ఉంటారని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటన స్థలాన్ని బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ పరిశీలించి ఘటనకు సంబంధించిన వివరాలను పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ కొల్లూరు మండలంలో లంక గ్రామాల్లో

టాటా ఏస్ బోల్తాపడిన సంఘటనలో మృతులు

కొబ్బరికాయ లోడ్ చేసుకుని కొల్లూరు నుంచి చెరుకుపల్లి వెళ్తూ దోనేపూడి కోటిపల్లి గ్రామాల మధ్య పంట కాలవలో బోల్తా పడి ముగ్గురు చనిపోయిన ఘటనపై విచారణ జరిపించి వివరాలను సమగ్రంగా సేకరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా తీవ్రంగా గాయాలైన వారిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపినట్లు ఎస్పీ తెలిపారు. పొట్టకూటి కోసం కూలి పనికి వెళ్లి తిరిగి మరో ఐదు నిమిషాలలో వెళ్లటూరు గ్రామంలో దిగి ఎవరి ఇంటికి వారు వెళ్లాల్సి ఉండగా మృత్యువు వారి కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసిందని వారి బంధువులు రోదిస్తున్నారు. ఈ ఘటనతో వెల్లటూరు మరియు చింతమోటు గ్రామాలతో పాటు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు.

బైకులు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి

ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ఘటనా స్థలాన్ని మూడు శాసనసభ్యులు నక్క ఆనందబాబు పరిశీలించారు. ఘటన జరిగిన తీరును వివరాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే క్షతగాత్రులను వైద్యశాలకు తరలించి వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్య సిబ్బందిని, పోలీస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మతి చెందిన కుటుంబాలకు ఆయన సంతాపం, సానుభూతి ని వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నెలకొల్పారు. అదేవిధంగా ఘటన సమాచారం తెలుసుకున్న వైసీపీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికుట అశోక్‌బాబు కూడా ఘటన ప్రాంతాన్ని పరిశీలించి జరిగిన సంఘటనకు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం

3లో

వచ్చే ఏడాదికి 'వెలిగొండ'

పశ్చిమాన కరువును జయిస్తాం: జలవనరుల శాఖ మంత్రి నిమ్మల

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం 2026 ఆసాంతానికి పూర్తి చేస్తామని, వెలిగొండ జలాలతో పశ్చిమాన కరువును జయిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. వెలిగొండకు పునాది వేసింది చంద్రబాబు అని, ఆయన చేతుల మీదుగా ఈ ప్రాజెక్టు ప్రారంభం అవుతుందని గట్టిగా చెప్పారు.

వెలిగొండ ప్రాజెక్టులో భాగమైన నల్లమల అటవీ సమీపాన వెలిగొండ సొరంగ మార్గాల పనులను మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం పరిశీలించారు. మొదటి సొరంగంలో 18 కిలోమీటర్ల దూరం మంత్రి ప్రయాణించారు. అత్యంత క్లిష్టమైన లైనింగ్ పనులను పరిశీలించడం గమనార్హం. అనంతరం ప్రాజెక్టు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో అక్కడకు చేరుకున్న రైతులకూ అవకాశం కల్పించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయ్యే వరకు నిద్రపోనని చెప్పారు. ఎప్పటికప్పుడు పురోగతి సాధించాల్సిందే నన్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులు, జరగాల్సిన పనుల గురించి అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ప్రాజెక్టు పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న పనులతో పాటు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ పూర్తి చేయడానికి మరో రూ.4 వేల కోట్లు అవసరమని అధికారులు మంత్రి నిమ్మల దృష్టికి తీసుకెళ్లారు.

3లో

వెలిగొండ ప్రాజెక్టు సొరంగ పనులను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల రామానాయుడు

బాలినేనికి శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

బాలినేనికి నాయకుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి-తాళ్లూరు

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో తాళ్లూరు నాయకులు ఆయనను కలిశారు. తాళ్లూరు జడ్‌పిటిసి మారా వెంకటరెడ్డి, బెల్లంకొండవారిపాలెం సర్పంచి సుమలత శ్రీకాంత్‌రెడ్డి, బిజెపి నాయకులు మూలంరెడ్డి ప్రసాద్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రైతుకు లబ్ధి చేకూర్చటమే లక్ష్యం

ప్రజాశక్తి-తాళ్లూరు

రైతులకు లబ్ధి చేకూర్చటమే ప్రభుత్వ లక్ష్యమని తహశీల్దారు బివి రమణారావు, ఎఒ బి ప్రసాద్‌రావు తెలిపారు. తాళ్లూరులోని రైతు సేవా కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంటల అమ్మకంపై అవగాహన కల్పించారు. అనంతరం రైతన్న మీకోసం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సహకార సంఘం చైర్‌పర్సన్ గుంది రమణారెడ్డి, మహిళా రైతులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
F.D.P 1/2025

నాలి రామకృష్ణమ్మ వగైరాలు ...పిటిషనర్లు/వాదులు
వర్సస్
నాలి కాశయ్య వగైరాలు ..రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To:
6వ రెస్పాండెంట్/6వ ప్రతివాది చిరునామా:
నాలి వెంకటేష్ తండ్రి చిన్న వెంకటసుబ్బయ్య, వయస్సు 23 సం.లు, హిందు, జిరాయితి, పాతమల్లాపురం గ్రామం, జె.సి. అగ్రహారం పోస్ట్, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పిటిషన్ షెడ్యూల్ ఆస్థులను విభాగములు చేసి పిటిషనర్లు / వాదులకు రావలసిన వాటాలను పొందుటకు గాను ఫైనల్ డిక్రీ పరిహారం పొందగోరి పిటిషనర్లు/వాదులు నీ వగైరాలపైన పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్లో మీకేమైన ఆక్షేపణలు వున్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది 08-01-2026 న ఉదయం గం. 10:30 ని.లకు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో నీ పరోక్షమందు పిటిషన్ను విమర్శించి తీర్మానించ బడునని తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 12-12-2025

ఇట్లు
శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
పిటిషనర్ /వాదిపరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 127/2024 in O.S. 115/2024

గడివేముల లక్ష్మీదేవి వగైరాలు ...పిటిషనర్లు/వాదులు
వర్సస్
దద్దనాల చిన్న రమణయ్య అలియాస్ రమణయ్య వగైరాలు ..రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To:
1వ రెస్పాండెంటు/1వ ప్రతివాది :
దద్దనాల చిన్న రమణయ్య వురఫ్ రమణయ్య, తండ్రి చిన్న తిరుపాలు వురఫ్ తిరుపాలు, 49 సం.లు, హిందు, జిరాయితి, ఉయ్యాలవాడ గ్రామం, గిద్దలూరు మం.ప్రకాశం జిల్లా.
2వ రెస్పాండెంటు/2వ ప్రతివాది :
దద్దనాల లిఖిత తండ్రి రమణయ్య వురఫ్ చిన్న రమణయ్య, 14 సం.లు, హిందు, విద్యార్థిని,
3వ రెస్పాండెంటు/3వ ప్రతివాది :
దద్దనాల తేజ తండ్రి రమణయ్య వురఫ్ చిన్న రమణయ్య, 9 సం.లు, హిందు, విద్యార్థిని, 2,3 ప్రతివాదులు మైనర్లు అయినందున గార్డియన్ తండ్రి **1వ ప్రతివాది** దద్దనాల చిన్న రమణయ్య వురఫ్ రమణయ్య, తండ్రి చిన్న తిరుపాలు వురఫ్ తిరుపాలు, 49 సం.లు, హిందు, జిరాయితి, ఉయ్యాలవాడ గ్రామం, గిద్దలూరు మం. ప్రకాశం జిల్లా

పై నెంబరు పిటిషన్ లో రెస్పాండెంట్లు/ప్రతివాదులు దావా షెడ్యూలు ఆస్థులను పరాధీనము చేయకుండ ఇంటరిమ్ ఇంజక్షన్ వగైరా పరిహారములు పొందగోరి మీ వగైరాల పైన పిటిషన్ ను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ లో మీకేమైన ఆక్షేపణలు వున్న యెడల మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది 15-12-2025న ఉదయం గం. 10:30 ని.లకు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో మీ పరోక్షమందు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 12-12-2025

ఇట్లు
శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
పిటిషనర్లు / వాదుల పరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 115/2025

గడివేముల లక్ష్మీదేవి వగైరాలు ...వాదులు
వర్సస్
దద్దనాల చిన్న రమణయ్య అలియాస్ రమణయ్య వగైరాలు ...ప్రతివాదులు

To,
1వ ప్రతివాది :
దద్దనాల చిన్న రమణయ్య వురఫ్ రమణయ్య, తండ్రి చిన్న తిరుపాలు వురఫ్ తిరుపాలు, 49 సం.లు, హిందు, జిరాయితి, ఉయ్యాలవాడ గ్రామం, గిద్దలూరు మం.ప్రకాశం జిల్లా.
2వ ప్రతివాది :
దద్దనాల లిఖిత తండ్రి రమణయ్య వురఫ్ చిన్న రమణయ్య, 14 సం.లు, హిందు, విద్యార్థిని,
3వ ప్రతివాది :
దద్దనాల తేజ తండ్రి రమణయ్య వురఫ్ చిన్న రమణయ్య, 9 సం.లు, హిందు, విద్యార్థిని, 2,3 ప్రతివాదులు మైనర్లు అయినందున గార్డియన్ తండ్రి 1వ ప్రతివాది దద్దనాల చిన్న రమణయ్య వురఫ్ రమణయ్య, తండ్రి చిన్న తిరుపాలు వురఫ్ తిరుపాలు, 49సం.లు, హిందు, జిరాయితి, ఉయ్యాలవాడ గ్రామం, గిద్దలూరు మం. ప్రకాశం జిల్లా

పై నెంబరు దావాలో వాదులు భాగ పంపిణీ వగైరా పరిహారములు పొందగోరి మీ వగైరాల పైన దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకేమైన ఆక్షేపణలు వున్న యెడల మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది 15-12-2025 చిన్న ఉదయం గం. 10:30 ని.లకు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 12-12-2025

ఇట్లు
శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు.

నోటీసు
ఒంగోలు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA NO 275/2025
CMA 7/2010

Y. వెంకటేశ్వర్లు ...పిటిషనరు
మరియు
Y. పిచ్చమ్మ (డైడ్) మరియు ఇతరులు ...రెస్పాండెంటుల్లు

To:
R5) గొట్లా లక్ష్మీదేవి W/o. తిరుపతయ్య
R/o. దాసల్ల పల్లి గ్రామం,
హనుమంతునిపాడు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు న పిటీషనరు మిమ్ములను మొదటి రెస్పాండెంట్ కు వారసులుగా చేర్పించమని దిలేతో పిటీషను దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నోటీసు జారీ కానందున కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేది 19.12.2025 వాయిదా వేసి యున్నారు. ఆరోజు ఉదయం గం 10.30 నిమిషాలకి మీరు స్వయంగా గాని మీ లాయర్ ద్వారా గాని పైకోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేనియెడల పిటిషను మీ పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది 19.12.2025

ఇట్లు
కరవది రాఘవరావు
పిటిషనర్ల తరపు అడ్వకేట్ ఒంగోలు

ORDER 32 RULE 3 CPC NOTICE
మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 128/2024 in O.S. 115/2024

గడివేముల లక్ష్మీదేవి వగైరాలు ..పిటిషనర్లు/వాదులు
వర్సస్
దద్దనాల చిన్న రమణయ్య అలియాస్ రమణయ్య వగైరాలు ...రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To:
1వ రెస్పాండెంటు/1వ ప్రతివాది :
దద్దనాల చిన్న రమణయ్య వురఫ్ రమణయ్య, తండ్రి చిన్న తిరుపాలు వురఫ్ తిరుపాలు, 49 సం.లు, హిందు, జిరాయితి, ఉయ్యాలవాడ గ్రామం, గిద్దలూరు మం.ప్రకాశం జిల్లా.
2వ రెస్పాండెంటు/2వ ప్రతివాది :
దద్దనాల లిఖిత తండ్రి రమణయ్య వురఫ్ చిన్న రమణయ్య, 14 సం.లు, హిందు, విద్యార్థిని,
3వ రెస్పాండెంటు/3వ ప్రతివాది :
దద్దనాల తేజ తండ్రి రమణయ్య వురఫ్ చిన్న రమణయ్య, 9 సం.లు, హిందు, విద్యార్థిని, 2,3 ప్రతివాదులు మైనర్లు అయినందున గార్డియన్ తండ్రి **1వ ప్రతివాది** దద్దనాల చిన్న రమణయ్య వురఫ్ రమణయ్య, తండ్రి చిన్న తిరుపాలు వురఫ్ తిరుపాలు, 49 సం.లు, హిందు, జిరాయితి, ఉయ్యాలవాడ గ్రామం, గిద్దలూరు మం. ప్రకాశం జిల్లా

పై నెంబరు పిటిషన్ లో 2,3 రెస్పాండెంట్లు, 2,3 ప్రతివాదులు మైనర్లు అయినందున వారికి 1వ రెస్పాండెంటు/1వ ప్రతివాదిని గార్డియన్ గా నియమించకోరుచు మీ వగైరాల పైన పిటిషన్ ను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ లో మీకేమైన ఆక్షేపణలు వున్న యెడల మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్యలో తేది 15-12-20352న ఉదయం గం. 10:30 ని.లకు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో మీ పరోక్షమందు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 12-12-2025

ఇట్లు
శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
పిటిషనర్లు / వాదుల పరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
EA.77/2025 in EP.54/2025

తునుగుంట్ల నాగలక్ష్మి ...పిటిషనరు
వర్సెస్
నూనే సుధాకరరరావు, వగైరా ...రేస్పాండంట్

To:
ప్రతివాది
1. నూనే సుధాకరరరావు, తండ్రి కోటేశ్వరరావు, R/o. డోర్ నెంబర్ 26- 1- 9 పప్పు బజార్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.,
2. జనపాటి అనిల్ కుమార్, తండ్రి రాజు R/o. 25-5-58, మూడవ లైన్, వంటవారి కాలనీ, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
3. తోట వెంకటేశ్వర్లు తండ్రి సత్యనారాయణ, R/o. 4-1-178, పన్నెండవ లైన్, రాజపానగల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల పిటిషనరు అమలు అర్జిలో క్లెయిమ్ పిటిషను దాఖలు చేసియున్నారు. మీరు నోటీసు నిమిత్తం కోర్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ఉతర్వులు ఇచియున్నారు. కావున మీరు తేది 31.12.2025 ఉదయం 10 గంటల 30 నిమిషాలు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలు పగలరు లేని యెడల మీ పరోకమందు విచారించి తీర్మానించబడునని ఇందుములముగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు. //

ఇట్లు
దండూరి వెంకటేశ్వర్లు
వాది తరపు న్యాయవాది జిల్లా కోర్టు ఆవరణ,
ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్: 9397865123

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
EA.78/2025 in EP.54/2025

తునుగుంట్ల నాగలక్ష్మి ...పిటిషనరు
వర్సెస్
నూనే సుధాకరరరావు, వగైరా ...రేస్పాండంట్

To:
ప్రతివాది:
1. నూనే సుధాకరరరావు, తండ్రి కోటేశ్వరరావు, R/o. డోర్ నెంబర్ 26- 1- 9 పప్పు బజార్, ఒంగోలు, ప్రకాశం జిల్లా. ,
2. జనపాటి అనిల్ కుమార్, తండ్రి రాజు R/o. 25-5-58, మూడవ లైన్, వంటవారి కాలనీ, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
3. తోట వెంకటేశ్వర్లు తండ్రి సత్యనారాయణ, R/o. 4-1-178, పన్నెండవ లైన్, రాజపానగల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల పిటిషనరు అమలు అర్జిలో స్టే పిటిషను దాఖలు చేసియున్నారు. మీరు నోటీసు నిమిత్తం కోర్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ఉతర్వులు ఇచియున్నారు. కావున మీరు తేది 31.12.2025 ఉదయం 10 గంటల 30 నిమిషాలు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలు పగలరు లేని యెడల మీ పరోకమందు విచారించి తీర్మానించబడునని ఇందుములముగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు. //

ఇట్లు
దండూరి వెంకటేశ్వర్లు
వాది తరపు న్యాయవాది జిల్లా కోర్టు ఆవరణ,
ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్: 9397865123

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 155/2025

షేక్ తంగెళ్ల తాహెర్ భాష ...వాది
వర్సస్
లింగినేని అర్జునరావు ...ప్రతివాది

To:
ప్రతివాది చిరునామా:
లింగినేని అర్జునరావు తండ్రి నాంచరయ్య, వయస్సు 60 సం.లు, హిందూ, వ్యాపారం, డోర్ నెం. 1-20, ఉప్పూడి గ్రామము, రేపల్లె మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది 18-12-2025 న ఉదయం గం. 10:30 ని.లకు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై, నీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 06-12-2025

ఇట్లు
శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 457/2025

మునగనూరి జగన్నాధరావు ...వాది
వర్సస్
షేక్ చిన్న మదార్ సాహెబ్ ...ప్రతివాది

To:
ప్రతివాది చిరునామా:
షేక్ చిన్న మదార్ సాహెబ్ తండ్రి మదార్ సాహెబ్ అలియాస్ దర్గా మదార్ సాహెబ్, వయస్సు 44సం.లు, ముస్లిం, ఎక్స్-ఆర్మీ, మసీదు దగ్గర, అంబవరం గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది 30-12-2025 న ఉదయం గం. 10:30 ని.లకు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై, నీ ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 12-12-2025

ఇట్లు
శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 926/2025 in O.S. 457/2025

మునగనూరి జగన్నాధరావు ...పిటిషనర్ /వాది
వర్సస్

షేక్ చిన్న మదార్ సాహెబ్ ..రెస్పాండెంట్ /ప్రతివాది

To:
రెస్పాండెంట్ /ప్రతివాది చిరునామా:
షేక్ చిన్న మదార్ సాహెబ్ తండ్రి మదార్ సాహెబ్ అలియాస్ దర్గా మదార్ సాహెబ్, వయస్సు 44సం.లు, ముస్లిం, ఎక్స్-ఆర్మీ, మసీదు దగ్గర, అంబవరం గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు పిటిషన్ లో పిటిషనర్ /వాది నీ తాలుకు పిటిషన్ షెడ్యూలు ఆస్థులను హాల్‌ఆప్తు చేయించగోరి పిటిషన్ దాఖలు చేసినందున సదరు పిటిషన్ లో నీకేమైనా ఆక్షేపణలు వున్న ఎడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది :30-12-2025 ఉదయం గం. 10:30 ని.లకు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై, నీ ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో నీ పరోక్ష మందు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 12-12-2025

ఇట్లు
శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
పిటిషనర్ /వాదిపరం అడ్వకేట్,
గిద్దలూరు.

దేవదాయ ధర్మదాయ శాఖ - ఆంధ్రప్రదేశ్
శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానము
మిట్టపాలెం గ్రామము, కోవిలంపాడు పోస్టు, సి.యస్.పురం మండలం, ప్రకాశం జిల్లా.

శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానములో పొరుగు సేవల సిబ్బంది తేది.01.10.2025 నుండి తేది.30.09.2027 వరకు అనగా రెండు సంవత్సరములకు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరడమైనది. సీల్డు టెండర్లు వేయదలచిన తేది.19.12.2025 ఉదయము 10.00 గం.లోపల దేవస్థానం వద్దకు వచ్చి సీల్డు టెండర్లు సమర్పించవలెను. ఇతరవివరములకు దేవస్థాన కార్యాలయము వద్ద సంప్రదించగలరు.

ఇట్లు
శ్రీ స్వామి వారి సేవలో

వ్యవస్థాపక ధర్మకర్త **ఆలయ కార్యనిర్వహణాధికారి**

అంగన్‌వాడీల గర్జన

(మొదటిపేజీ తరువాయి)

మెరుగైన వేతనం అమలు చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారం చేపట్టాక ప్లేట్ ఫిరాయిస్తున్నట్లు ఆరోపించారు. అంగన్‌వాడీలకు తమ ప్రభుత్వం ఎన్నో చేసినట్లు కబుర్లు చెప్పుకునే మంత్రులు తమ ఆందోళనలు, పోరాటాల ఫలితంగా మొక్కుబడిగా అమలు చేసినవే తప్ప కీలక సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని గుర్తు చేశారు. ఆందోళన ఫలితంగా గ్రాడ్యూటీ జీఓ ఇచ్చారే కాని నేటికీ అమలు చేయకపోవడం ప్రభుత్వానికి అంగన్‌వాడీల పట్ల ఎటువంటి వైఖరితో ఉందో అర్థం అవుతోందన్నారు. గ్రాడ్యూటీ జీవో అమలు కాకపోవడం వల్ల ఇటీవల ప్రమాదానికి గురై మరణించిన సింగరాయకొండ కార్యకర్త, ఏలూరు కార్యకర్త కుటుంబాలు నష్టపోయినట్లు గుర్తు చేశారు. 4,5 ఏళ్ల క్రితంకాలం చెల్లిన ఫోన్లు వద్దంటూ ఆందోళన చేపడితే, డిసెంబర్ 13 సమ్మె నోటీస్ ఇచ్చిన మీదటే హడావుడిగా 10వ తేదీన ఫోన్లు పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించిన వైనాన్ని సుబ్బరావమ్మ గుర్తు చేశారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకనుగుణంగా రూ.26 వేలు వేతనం అమలు చేయాలని, డిసెంబర్ 20 లోపుగా గ్రాడ్యూటీ అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చి ఆ ప్రకారం వేతనం అమలు చేయాలని, సూపర్‌వైజర్ పోస్టులు ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని, 3-6 ఏళ్ల బాలలను అంగన్‌వాడీలకు పంపేలా చర్యలు చేపట్టాలని, అంగన్‌వాడీలను గుజరాత్ ప్రభుత్వం తరహాగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కాగా అంగన్‌వాడీలను వేధింపులకు గురిచేస్తున్న ప్రకాశం జిల్లా ప్రాజెక్టు డైరెక్టరు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెల్లిలా వ్యవహరిస్తున్నట్లు దుయ్యబట్టారు. అంగన్‌వాడీలపై, యూనియన్ నేతలపట్ల నియంతలా వ్యవహరిస్తున్న పీడీని జిల్లా నుంచి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. చేతనైతే అక్రమ వసూళ్ల నిలిపివేసి తన వ్యక్తిత్వం కాపాడుకోవాలని హితవు పలికారు. అంగన్‌వాడీలను బెదిరిస్తూ, అమానవీయంగా వ్యవహరిస్తున్న ప్రాజెక్టు డైరెక్టర్‌ను జిల్లా నుంచి బదిలీ చేసే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. 40 ఏళ్లుగా అంగన్‌వాడీ కేంద్రాలు నడుపుతూ, ఎన్నో ఉద్యమాలు చేపట్టిన తాము ప్రాజెక్టు అధికారి బెదిరింపులకు బెదరబోమని హెచ్చరించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు గ్రాడ్యూటీ అమలు చేస్తున్నట్లు మంత్రి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. జీవో ప్రకారం కార్యకర్తలు రిటైర్ అయ్యే నాటికి పొందే వేతనం సర్వీస్ లెక్కించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశ్యపూర్వకంగానే అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఆరోపించారు. అంగన్‌వాడీల ఆందోళనలకు ప్రభుత్వాలే కారణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఏ బడ్జెట్‌లోనూ ఒక్క పైసా కేటాయించలేదని, ఏ కేబినెట్ సమావేశంలోనూ అంగన్‌వాడీల సమస్యపై చర్చించలేదని విమర్శలు చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీల సహనానికి పరీక్ష పెడుతోందని, వారి ఆగ్రహానికి గురికాక ముందే ప్రభుత్వం దిగి రావాలని, లేకుంటే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ అంగన్‌వాడీల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం శోచనీయమన్నారు. శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి కల్పన మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ పి రాజాబాబుకు నేతలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు, నాయకులు బంకా సుబ్బారావు, జి రమేష్, టి మహేష్, ఆర్ మాలకొండయ్య, టి రాము, వి మోజెస్, పెన్షనర్స్ సంఘ నాయకులు జి శేషయ్య, ఎస్‌వి శ్రీనివాసరావు, దామా శ్రీనివాసరావు, జిల్లా నలుమూలలకు చెందిన అంగన్‌వాడీ ప్రాజెక్టు యూనియన్ నాయకులు ఎన్ ధనలక్ష్మి, సుబ్బమ్మ, ఎమీమా, ముక్కు మహాలక్ష్మి శేషమ్మ, పోలమ్మ, శోభారాణి, సుజాత, తిరుపతమ్మ, మల్లేశ్వరి, ప్రశాంతి, ఆదిలక్ష్మి ప్రభావతి వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రకాశం భవన్ వెలుపల వైఎస్ బొమ్మ నుంచి సెంటర్ గేట్ వరకు కార్యకర్తలు బైఠాయించారు. కాగా ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలు ఫ్రాక్చరై మంచానికి పరిమితం అయిన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ సహాయకుల తోడుతో వాకర్‌పై ధర్నాకు హాజరు కావడం అంగన్‌వాడీలకు స్ఫూర్తి నింపింది.

వచ్చే ఏడాదికి 'వెలిగొండ'

(మొదటి పేజీ తరువాయి)

దీనికి మంత్రి నిమ్మల వ్యంగంగా స్పందించారు. పనులన్నీ పెండింగ్‌లో ఉండగా ప్రాజెక్టు పూర్తయిందని, జాతికి అంకితమని వైసిపి అధినేత జగన్ ఎలా అంటారని ఎద్దేవా చేశారు. దీన్నిబట్టి చూస్తే దగాకు, మోసానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టులో జగన్ చేసిన మోసం, దగా తెలియాలని రైతులతో కలసి సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హెడ్ రెగ్యులేటరులో 2200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తి చేశామని ఆయన స్పష్టం చేశారు. ఈ 18 నెలల కాలంలో సొరంగాలలో క్లిష్టమైన 3 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం నాలుగు గ్యాంట్రీలతో రోజుకు 12 మీటర్ల మేర లైనింగ్ పనులు చేస్తుండగా, గ్యాంట్రీల సంఖ్యను పెంచి అనుకున్న లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించినట్లు చెప్పారు.

ఫీడర్ కెనాల్‌లో 45వేల క్యూబిక్ మీటర్ల హార్డ్ రాక్ పనులు చేయాల్సి ఉండగా, ఇప్పటికే 28వేల క్యూబిక్ మీటర్ల పనులు పూర్తి చేసినట్లు వివరించారు. ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం రూ.456 కోట్లతో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ డిసెంబర్‌లోనే పనులు మొదలు పెడతామని, వచ్చే సీజన్‌కు పూర్తి చేయాలనేది లక్ష్యంగా ఏజెన్సీకి సూచించినట్లు చెప్పారు. తీగలేరు కెనాల్‌కు సంబంధించి 600 మీటర్ల టన్నెల్ లైనింగ్ చేయడంతో పాటు గేట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నల్లమల సాగర్ ముంపుతో 9.6 కి.మీ పర్మినెంట్ డైవర్షన్ రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టినట్లు చెప్పారు. మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు పూడ్చి, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను పూర్తి చేసి, లైనింగ్ పనులు, కొత్త లక్ష్యాలు నిర్దేశించి వేగంగా పనులు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, జగన్ విధ్వంసం చేసిన ఇరిగేషన్ రంగాన్ని చంద్రబాబు గాడిలో పెట్టారని మంత్రి నిమ్మల చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సిఎం చంద్రబాబు మొదటి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 2026లో వెలిగొండ సొరంగాల ద్వారా నల్లమల సాగర్‌ను కష్టాజలాలతో నింపుతామని ఆయన స్పష్టం చేశారు. మంత్రి నిమ్మల వెంట మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, చీఫ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్, వెంకటేశ్వరరావు, ఎస్.ఇ. అబుతాలిం, మెగా సంస్థ అధినేత కష్ణారెడ్డి, ఇఇ కష్ణారెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, డిఎస్‌పి డాక్టర్ యు.నాగరాజు, యర్రగొండపాలెం సిఐ అజయ్‌కుమార్, పెద్దదోర్నాల తహశీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, ఎంపిడిఒ ప్రసూనదేవి, టిడిపి నాయకులు ఏరువ మల్లికార్జున్‌రెడ్డి, కొప్పుల సుబ్బారెడ్డి, దొడ్డ శేషాద్రి, చంటి, పొందుగుల రామిరెడ్డి, ఈదర మల్లయ్య, అమిరెడ్డి మల్లారెడ్డి, శివారెడ్డి పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రెండు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు మృతి

(మొదటి పేజీ తరువాయి)

సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ ఘటన పరిశీలించిన వారిలో వేమూరు సిఐ పీవీ ఆంజనేయులు భట్టిప్రోలు, కొల్లూరు ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు బైకులు ఢీకొని ఇద్దరు మృతి

బాపట్ల : ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో బైకులపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బాపట్ల నియోజకవర్గ పరిధిలో పిట్టలవానిపాలెం-చందోలు మార్గంలో కొత్తపాలెం అడ్డరోడ్డు వద్ద శుక్రవారం పొద్దుపోయాక చోటు చేసుకుంది. చందోలు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరం మండలం చిన్నమట్లపూడి గ్రామానికి చెందిన షేక్ జూన్ సైదా, అదే మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన ఆట్ల భానుప్రకాష్ బైక్‌పై ప్రయాణిస్తూ కొత్తపాలెం అడ్డరోడ్డు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. జూన్ సైదా బండి వెనుక ఉన్న మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. వైద్యం నిమిత్తం ఆమెను పిట్టలవానిపాలెం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఎస్‌ఐ శివకుమార్ ప్రమాద స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతులను పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ శివకుమార్ తెలిపారు.

చోరీ కేసులో నిందితులు అరెస్టు

రూ.14 బంగారం, కారు స్వాధీనం

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్.

మండలంలో పలు గ్రామాల్లో చోరీలకు పాల్పడుతున్న బాపట్ల జిల్లా చీరాలకు చెందిన సయ్యద్ ఆఫ్రోజ్ ,కడప జిల్లా మైదుకూరుకు చెందిన సుంకర ఖాదర్ బాషాను గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ తన సిబ్బందితో శుక్రవారం అరెస్టు చేశారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మార్కాపురం డిఎస్‌పి యు.నాగరాజు వివరాలకు వెల్లడించారు. గత నెల 23న గిద్దలూరు మండలం దొడ్డంపల్లి బస్టాండ్ సమీపంలోని ఓ ఇంటిలో నిందితులు చోరీకి పాల్పడినట్లు తెలిపారు. అందులో భాగంగా నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.14 లక్షల విలువైన బంగారు ఆభరణాలు ఓ కారును స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపి సిఐ సురేష్, ఎస్‌ఐ ఇమ్మానియేలు, ఎఎస్‌ఐ జిలాని సాహెబ్, హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.బ్రహ్మయ్య ,డిజి శ్రీనివాసులు హోంగార్డు కాజపీరాను డిఎస్‌పి అభినందించారు.

ఆటో డ్రైవర్ మృతి

ప్రజాశక్తి- సిఎస్‌పురం రూరల్

గేదెను ఢీకొని ఆటో బోల్తా కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. .ఈ ఘటన మండల పరిధిలోని గణేషనపల్లి గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో సిఎస్‌పురానికి చెందిన ఆటో డ్రైవర్ పసుపులేటి రమణయ్య (52) మృతిచెందాడు.

పాస్‌పోర్టు పోయినది

మార్కాపురం మండలంలోని ఇడుపూరు గ్రామానికి చెందిన పగడాల వెంకట అనిల్, తండ్రి: వెంకటేశ్వర్లు నకు చెందిన ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. జిరాక్స్ తీయించుకునేందుకు మార్కాపురం వస్తుండగా ఇడుపూరు సమీపంలోని జగనన్న కాలనీ వద్ద జారిపోయినది. వెతికినా కనిపించలేదు. పాస్‌పోర్టు నెం: C2676084. ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరని మనవి.

పగడాల వెంకట అనిల్
ఇడుపూరు గ్రామం, మార్కాపురం మండలం,
సెల్: 9573027837.

మహారాజశ్రీ మూడవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో ఒంగోలు
MVOP NO 134/2024

మద్దసాని పోల్ రాజ్, రిప్రజెంటెడ్ బై మద్దసాని కాంతమ్మ ...పిటిషనర్

వర్సెస్

P. చెన్నకేశవులు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

To:

R2) దొడ్డక శ్రీవల్లి
W/o. డి. శివన్నారాయణ,
బస్ ఓనర్ బి నెంబరు AP27T Y6635
R/o. ప్లాట్ నెంబర్ 401,
రాయమెదాస్ అపార్ట్ మెంట్, సంతపేట,
ఒంగోలు, ప్రకాశం జిల్లా

పై తెలిపిన కేసు నందు రెండో రెస్పాండెంట్ కు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసు పంపినప్పటికీ నోటీసు తీసుకోనందున కోర్టు వారు పేపర్ ద్వారా నోటీసు ఇవ్వాలని ఆర్డర్ వేసియున్నారు కావున 2వ రెస్పాండెంట్, వాయిదా రోజు అనగా తేది: 29.12.2025 న ఉదయం 10:30 కి స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియగోరుచున్నాము, లేని యెడల మీ పరోక్షమున కేసు విచారణ జరుగునని ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది

వాయిదా తేదీ 29.12.2025

ఇట్లు
R. కేశవరావు
పిటిషనర్ తరపు న్యాయవాది
ఒంగోలు
ఫోన్ నెం.9247412283

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 20/2025

వెన్నా రాజేశ్వరి ...వాది

వర్సెస్

శింగారెడ్డి సుబ్బారెడ్డి మరియు ఇతరులు ...ప్రతివాదులు

టు,

డి-3. దండా శిరీష, భర్త: ప్రసన్న గురవారెడ్డి, హిందూ, గృహిణి, నివాసం: ఎస్.కొత్తపల్లి గ్రామం, పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా.

నీ పైన మరి కొంతమంది పైన వాదులు భాగపరిష్కారం నిమిత్తం దావాను దాఖలు చేసి ఉన్నారు. ఈ దావా నందు వాదులు మధ్యంతర ఉత్తర్వులు కోరుతూ ఐ.ఎ. 267/2025 నెంబరు మధ్యంతర ఉత్తర్వులు కోర్టు వారు పాలించి ఉన్నారు. దరిమిళా కోర్టు వారి ద్వారా నీకు దావా సమనులు మరియు ఐ.ఎ. నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ తీసుకొనులేని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా సమనులు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున వాయిదా 26-12-2025వ తేదీ ఉన్నది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించి బడునని ఖండితముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 26-12-2025

షేక్ మహమ్మద్ షరీఫ్
అడ్వకేట్, మార్కాపురం.

నోటీసు
ఒంగోలు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA NO 277/2025
CMA 7/2010

Y. వెంకటేశ్వర్లు ...పిటిషనరు

మరియు

Y. పిచ్చమ్మ (డైడ్) మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు

To:

R5) గొట్లా లక్ష్మీదేవి W/o. తిరుపతయ్య
R/o. దాసుల పల్లి గ్రామం, హనుమంతునిపాడు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు న పిటీషనరు మిమ్ములను మొదటి రెస్పాండెంట్ కు వారసులుగా చేర్పించమని పిటీషను దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నోటీసు జారీ కానందున కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేది 19.12.2025 వాయిదా వేసి యున్నారు. ఆరోజు ఉదయం గం 10.30 నిమిషాలకి మీరు స్వయంగా గాని మీ లాయర్ ద్వారా గాని పైకోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేనియెడల పిటిషను మీ పరోక్షంగా తీర్మానించ బడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది 19.12.2025

ఇట్లు
కరవది రాఘవరావు
పిటిషనర్ల తరపు అడ్వకేట్, ఒంగోలు

నోటీసు
ఒంగోలు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA NO 276/2025
CMA 7/2010

Y. వెంకటేశ్వర్లు ...పిటిషనరు

మరియు

Y. పిచ్చమ్మ (డైడ్) మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు

To

R5) గొట్లా లక్ష్మీదేవి W/o. తిరుపతయ్య
R/o. దాసుల పల్లి గ్రామం,
హనుమంతునిపాడు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు న పిటీషనరు మిమ్ములను మొదటి రెస్పాండెంట్ కు వారసులుగా చేర్పించమని అబేట్‌మెంట్ ఆర్డర్ ను రద్దు చేయమని పిటీషను దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నోటీసు జారీ కానందున కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేది 19.12.2025 వాయిదా వేసి యున్నారు. ఆరోజు ఉదయం గం 10.30 నిమిషాలకి మీరు స్వయంగా గాని మీ లాయర్ ద్వారా గాని పైకోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేనియెడల పిటిషను మీ పరోక్షంగా తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది 19.12.2025

ఇట్లు
కరవది రాఘవరావు
పిటిషనర్ల తరపు అడ్వకేట్ ఒంగోలు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం: 12/2023
ఇన్
ఓ.ఎస్. నెం: 161/2018

బిట్వీన్ :

కందుసాని గురవారెడ్డి అలియాస్ గురువారెడ్డి ...డి. హెచ్.ఆర్

వర్సెస్

కటకం వెంకట సుధాలలిత కుమారి ... జె.డి.ఆర్

జె.డి.ఆర్. చిరునామా:

కటకం వెంకట సుధాలలిత కుమారి
భర్త: లేట్ శ్రీరాములు, వయసు 39 సం॥, హిందూ, నివాసం: యడవల్లి గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.ని డి.హెచ్.ఆర్ నీకు చెందిన ఆస్తిని వేలం వేయించి డిక్రీ బాకీ వసూలు చేయు నిమిత్తం పై కోర్టులో దాఖలు చేయగా సదరు ఇ.పి. నందు శ్రీ కోర్టు వారు మీకు ఆర్డర్ 21 రూల్ 66 ప్రకారం నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నారు. కావున ఘనమైన కోర్టు వారు జె.డి.ఆర్ అయిన మీకు ఆర్డర్ 21 రూల్ 66 ప్రకారం నోటీసులు జారీ నిమిత్తం 22-12-2025న వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించ బడునని ఖండితముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 22-12-2025

మధిరె శ్రీరామిరెడ్డి, అడ్వకేట్,
భాష్యం స్కూల్ దగ్గర,
ఎన్.ఎస్.నగర్, మార్కాపురం,
సెల్: 9440183063.

మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ శ్రీనివాసరావు

బోధనేతర బాధ్యతలు తప్పించాలి

ప్రజాశక్తి - కారంచేడు

బోధనకు మాత్రమే ఉపాధ్యాయులను ఉపయోగించుకోవాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు కోరారు. యాప్‌లు, రిపోర్టులు ఇలా నిత్యం అనేక ఆన్లైన్లు పనులు అప్పగించి పూర్తి చేయాలని చెప్పడం సరైన విధానం కాదని తెలిపారు. విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలంటే ఉపాధ్యాయుడి సమయం విద్యార్థికి కేటాయించేలా ప్రభుత్వ విధానం ఉండాలని అన్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు రూ.వేల కోట్లు ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశం రామానాయుడు కమ్యునిటీ హాలులో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శులు పద్మావతి, సురేష్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు పావులూరి శ్రీనివాసరావు, కాశాధికారి మీరావలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులుగా వై హనుమంతరావు, అధ్యక్షులు ఎ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరావు, టి మార్తమ్మ, ప్రధాన కార్యదర్శి షేక్ మీరావలి, కోశాధికారి జి బాల కోటేశ్వరరావు, ఆరుగురు కార్యదర్శులు, పది మంది సభ్యులు ఎంపికయ్యారు. జిపిఎస్ కన్వీనర్లు ఇద్దరు, కుటుంబ సంక్షేమ, సాంస్కృతిక, జిల్లా కౌన్సిలర్లుగా ఆరుగురిని ఎంపిక చేశారు.

సహాయం అందిస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులు

నిరుపేదకు ఫ్రెండ్స్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బాపట్ల

నిరుపేదలకు తమ వంతు సహాయం అందించడంలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ముందుంటుందని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి అన్నారు. పట్టణంలోని బెస్తపాలెంకు చెందిన షేక్ మాసు అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కుటుంబ పోషణకు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం శుక్రవారం అందజేశారు. కూరగాయల మార్కెట్లో షాపులో గుమస్తాగా పనిచేసే షేక్ మాసు వెన్నుభాగం ఇబ్బందితో ఆరోగ్యశ్రీ పథకంపై ఆపరేషన్ చేయించుకున్నారు. ఏ పని చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్న బాధితుడికి ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. బాధితుడి స్థితిని చూసి స్పందించిన ఆర్గనైజేషన్ సభ్యులు ఇనపగోళ్ళ రంగారావు మరో రూ.2వేలు అదనంగా అందించారని అన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వేజెండ్ల శ్రీనివాసరావు, బత్తుల సురేష్, సువర్ణ రాజు, మద్దిబోయిన గోపి, బికె రమేష్, బండి శ్రీనివాసరావు, యలవల శ్రీనివాసరావు, బండ్రెడ్డి అంకమ్మరావు, యర్రంశెట్టి పవన్, పెద్దమళ్ళ శ్రీకాంత్, శ్రీను పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - చెరుకుపల్లి

నేడు 2వ శనివారం సందర్భంగా చెరుకుపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి, కావూరు ఫీడర్స్, గూడవల్లి 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా నేడు శనివారం ఉదయం 8 నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎఒ బి పోతురాజు తెలిపారు. మండలంలోని చెరుకుపల్లి, కావూరు, గూడవల్లి, కనగాల, గుళ్ళపల్లి పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. ముందుగా నీళ్ల పట్టిపెట్టుకోవాలని సూచించారు. తమ సిబ్బందికి విద్యుత్ వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నా

వేతనాలు పెంచాలని వినతి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల వేతనాలు పెంపుపై స్పందించకపోవడంతో అంగన్‌వాడీలు ఆందోళనకు దిగాల్సి వచ్చిందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి అన్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మహిళల సాధికారత గురించి గొప్పలు చెప్పుకున్న కూటమి నాయకులు అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీలకు వేతనాలు పెంపుదల అంశం పక్కకు నెట్టేశారని అన్నారు. అంగన్‌వాడీలు 42రోజుల సమ్మె సందర్భంగా వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నేడు బడ్జెట్ లేదంటూ మహిళలను రోడ్డున పడేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల జీతాలు పెంచుతామని హామీ ఇచ్చిన అప్పటి ప్రతిపక్ష నాయకులు, నేడు అధికారంలోకి వచ్చాక కనీసం అంగన్వాడీ సమస్యల పట్ల స్పందించడం లేదన్నారు. ఈ పోరాటం ఆరంభం మాత్రమే అన్నారు. భవిష్యత్తులో మరో చారిత్రాత్మకమైన పోరాటానికి సిద్ధమవుతారని హెచ్చరించారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. హెల్పర్ల పదోన్నతులకు నిర్దిష్టమైన మార్గదర్శకాలు రూపకల్పన చేసి ప్రభుత్వం వేతనాలు పెంపుదల చేస్తూ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి పి రేఖ ఎలిజబెత్, ఎఐటియుసి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ వాణిశ్రీ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. అన్ని యాప్‌లు కలిపి ఒక యాప్‌గా మార్చాలని అన్నారు. సెంటర్ నిర్వహణకు 5జి ఫోన్లు ఇవ్వాలని, ఎస్ఆర్ఎస్ రద్దు చేయాలని, గ్రాట్యూటీ అమలుకు మార్గదర్శకాలు రూపొందించాలని అన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని కోరారు. పెండింగ్లో ఉన్న 164 సూపర్ వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని అన్నారు. ధర్నా శిబిరం వద్దకు విచ్చేసిన ఐసిడిఎస్ పిడి రాధా మాధవికి, కలెక్టరేట్లో కలెక్టరు వినోద్ కుమార్‌కు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె జాన్సీ, సిఐటియు జిల్లా కార్యదర్శి సీహెచ్ మజుందార్, కోశాధికారి సిహెచ్ మణిలాల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం వసంతరావు, కె శరత్ బాబు, పి మనోజ్, అంగన్‌వాడీ నాయకులు శారద, కె రత్నకుమారి, వై మేరీమణి, బసవమ్మ, యానిమేటర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు కె లక్ష్మి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి బి శామ్యూల్, నాయకులు సింగరాకొండ పాల్గొన్నారు.

ధర్నాకు హాజరైన అంగన్వాడీ కార్యకర్తలు

చేనేత సహకార సంఘాల బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చేనేత సహకార సంఘాలకు ఆప్కో బకాయిలు ఇప్పించాలని ప్రజా దర్బార్‌లో ఇచ్చిన వినతి పత్రాలు బుట్ట దాఖలు అయ్యాయని ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ ఆరోపించారు. ఎపి చేనేత కార్మిక సంఘం వేమూరు, రేపల్లె ప్రాంతీయ కమిటీ సమావేశం ఐలవరంలో దీపాల సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగు సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల వేమూరు శాసన సభ్యులు భట్టిప్రోలులో నిర్వహించిన ప్రజాదర్బారులో భట్టిప్రోలులోని రెండు చేనేత సహకార సంఘాలకు ఆప్కో నుంచి రూ.19 లక్షలు రావాల్సి ఉందని, ఆ బకాయిలు ఇప్పించాల్సిందిగా సంఘం తరపున వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఆ సందర్భంగా శాసన సభ్యులు సంబంధిత అధికారులకు ఆ వినతి పత్రాన్ని అందజేశారని, కానీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాకపోగా సమస్య పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమాచారం వచ్చిందని ఆయన తెలిపారని అన్నారు. కావున వెంటనే సహకార సంఘా లకు ఆప్కో నుంచి రావాల్సిన బకాయిలు ఇప్పించాలని కోరారు. సహకార సంఘాల్లో పనిచేస్తున్న చేనేత కార్మికులకు త్రిప్పు పండు ఇప్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జి మురళి, బి నాగ మల్లేశ్వరరావు, ఎస్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చేనేత నాయకులు సత్యనారాయణ

జాతీయ ఫెన్సింగ్ క్రీడకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయ స్థాయిలో ఫెన్సింగ్ క్రీడకు బాపట్ల విద్యార్థులు ఎంపికైనట్లు ఇండియా కోచ్ ఆర్ నాగ చిరంజీవి విలేకరులకు శుక్రవారం తెలిపారు. నెల్లూరు బుచ్చిరెడ్డి పాలెం సెయింట్ మెర్సి జూనియర్ కళాశాల్లో 69వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలబాలికల ఫెన్సింగ్ క్రీడా పోటీలు ఈనెల 9, 10, 11 తేదీల్లో నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో 13 జిల్లాల బాల, బాలికలు పాల్గొన్నారు. పోటీలో ఉమ్మడి గుంటూరు జిల్లా క్రీడాకారుల్లో గుంటూరు క్రీడా ప్రాధికార సంస్థ నుండి ఒకరు ఖేలో ఇండియా ఫెన్సింగ్ సెంటర్ నుండి ముగ్గురు క్రీడాకారులు విజయం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. డిసెంబర్ 21, 22, 23, 24, 25 తేదీల్లో మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి ఫెన్సింగ్ క్రీడా పోటీలకు హాజరు కానున్నారని తెలిపారు. గుంటూరు జిల్లా నుండి ఎం చేతన సాయి, బాపట్ల ఖేలో ఇండియా నుండి కె హారిన్ యువ కాంబ్లే, హర్షిత్, మేఘశ్రీ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర పిఈటి, పిడి గౌరవ అధ్యక్షులు సిహెచ్ కొండయ్య, స్కూల్ గేమ్ గుంటూరు జిల్లా కార్యదర్శి ఎం గోపి, వెనిగండ్ల జెడ్‌పి స్కూల్ ఫిజికల్ డైరెక్టర్స్, ఖేల్ ఇండియాకోచ్ కె సంగీత బాబు, ఆర్ నాగ చిరంజీవి పాల్గొన్నారు.

విద్యార్థులతో వ్యాయామ ఉపాధ్యాయులు

14న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - కారంచేడు

తిరుమలశెట్టి శ్రీహరి

మండలంలోని కారంచేడులో ఈనెల 14న ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎపి ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తిరుమలశెట్టి శ్రీహరి తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో నోవా అగ్రిగ్రూప్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక యార్లగడ్డ కల్యాణ మండపంలో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. శిబిరంలో కంటి పరీక్షలు, అవసరమైన చికిత్సలు, శస్త్రచికిత్సలు సంబంధించి వైద్యుల సూచనలు ఉచితంగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

నాసా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - మార్టూరు

నేషనల్ స్పేస్ సొసైటీ (నాసా) అమెరికన్ రీసెర్చ్ సెంటర్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ పోటీ పరీక్షల్లో పాల్గొంటున్న మార్టూరు శ్రీ చైతన్య విద్యార్థులకు పాఠశాల ఆవరణలో శుక్రవారం ఎంఈఒ వస్త్రాం నాయక్ నాసా కిట్స్ శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇటువంటి పోటీల్లో పాల్గొనడంతో విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలో ఆసక్తి పెరుగుతుందని అన్నారు. ప్రపంచ స్థాయి విద్యను ఆభ్యసించడానికి ఇవి ఎంత గానో దోహదపడతాయని తెలిపారు. ప్రతిష్టాత్మకమైన పోటీ పరీక్షలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ కె సంపత్ కుమార్, ఎజిఎం డాక్టర్ నూతలపాటి అంజయ్య, జి అప్పాజీ, కె శ్రీనివాసరావు, కార్తీక్, రాజ్యలక్ష్మి, గీత, సునీత, ఎఒ ఏలూరి శేషగిరిరావు అభినందించారు.

విద్యార్థులకు వస్త్రాలు, పరుపులు అందజేస్తున్న దృశ్యం

వస్త్రాలు అందజేత

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లె రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇసుకపల్లిలోని అభ్యుదయ బాలికల సేవా సదన్ చిల్డ్రన్స్ హోమ్ నందు 25 మంది బాలికలు పేద విద్యార్థులకు పరుపులు, నూతన వస్త్రాలు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ చైర్మన్ ఎంఎం సక్సేన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఈ తరహా సేవలు వినియోగించుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. చదువును మించిన సంపద మరొకటి లేదని గుర్తు చేశారు. పేద విద్యార్థులకు రోటరీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. రోటరీ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. తాము అందిస్తున్న సహాయం సద్వినియోగం చేసుకోవాలని, అభివృద్ధి చెందాలనికోరారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు జివిస్ శ్రీనివాసరావు, కార్యదర్శి ఆర్‌కె రామకృష్ణ, ప్రబల సుబ్ర హ్మణ్యం, యార్లగడ్డ బుచ్చిరావు, జి బాపారావు, వై సాయే శ్వరరావు, డి రామారావు, సిహెచ్ కిషోర్, కె పూర్ణ చంద్రరావు, ఆశ్రమ నిర్వాహకులు బాబురావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
5
శనివారం 13 డిసెంబర్ 2025

కౌలు రైతు ఆత్మహత్య

పంట నష్టాలు, అప్పులే కారణం!

ప్రజాశక్తి-మార్కాపురం

వ్యవసాయానికి ప్రభుత్వ సహకారం కొరవడింది. పండిన పంట దిగుబడులకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ప్రకృతి విపత్తులతో పంట నష్టం జరిగినా తగిన సాయం అందడం లేదు. మొత్తంగా సాగునే నమ్ముకున్న రైతన్నలకు పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు. పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు పెరిగిపోతున్నాయి. అప్పు తీర్చే దారి లేక.. అవమానాలు భరించలేక తనువు చాలించడం రైతన్నల వంతైంది.

మార్కాపురం మండలంలోని కె కొత్తపల్లి గ్రామంలో కౌలు రైతు ఇమ్మడి ఆంజనేయులు(45) ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ఆయనకు భార్య పద్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

మృతిచెందిన ఆంజనేయులు

ఇమ్మడి ఆంజనేయులు కడు పేదరికంలో ఉన్నాడు. కె.కొత్తపల్లి గ్రామంలో నివాసం ఉండేందుకు ఇల్లు తప్ప సెంటు భూమి కూడా లేదు. తాను నమ్ముకున్న వ్యవసాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. అదే గ్రామంలో పది ఎకరాల భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయంలో నిమగ్నమయ్యాడు. ఏటా పత్తి, మిరప పంటలు సాగు చేయడం జరుగుతోంది. గత ఏడాది మిర్చితో పాటు పత్తి దిగుబడులకు గిట్టుబాటు ధరలు లభించలేదు. మిర్చి పంటలో కోత కూలీ కూడా రాకపోవడంతో పెట్టుబడులన్నీ అప్పులుగా పేరుకున్నాయి. పత్తి సంగతి కూడా అంతే. ఈ ఏడాది కాలం అనుకూలిస్తుందనుకున్న సమయంలో మొంథా తుపాను దెబ్బతీసింది. పత్తి, మిర్చి పనికి రాకుండా పోయింది. ఈ రెండేళ్లలో జరిగిన నష్టం ఆయా పంటలపై పెట్టిన పెట్టుబడులన్నీ ఆవిరయ్యాయి. మొత్తంగా రూ.10 లక్షలకు పైగా అప్పు మిగిలింది. చేసిన అప్పుకు వడ్డీ తోడైంది. వడ్డీ వ్యాపారులు తమ బాకీ తీర్చాలని పదేపదే వేధింపులు మొదలు పెట్టారు. చేసిన అప్పులు తీర్చేందుకు ఎలాంటి ఆస్తులు లేవు. చేసేదేమీ లేక... అవమానాలు భరించలేక తనువు చాలించాలనే నిర్ణయానికి వచ్చాడు. కుటుంబ సభ్యులు లేని సమయంలో ఉరి వేసుకుని ఆంజనేయులు ఆత్మహత్య చేసుకున్నాడు. కొంత సమయం తరువాత కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూడగా ఆంజనేయులు విగతజీవిగా కనిపించాడు. దీంతో భార్య పద్మ, కుమార్తెలు, కుమారుడు, బంధువులు శోక సముద్రంలో మునిగారు. కడు పేదరికంలో ఉన్న ఆంజనేయులు కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజం బాగుంటుంది..

టాన్యా జయంతి కార్యక్రమంలో పలువురు వైద్యులు..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం- సమాజం ఆరోగ్యంగా ముందుకు సాగుతుందని పలువురు వైద్య నిపుణులు పేర్కొన్నారు. ప్రజావైద్యురాలు డాక్టర్ మోటూరు టాన్యా జయంతి సందర్భంగా శుక్రవారం ఒంగోలులోని బెతూన్ నర్సింగ్ హోమ్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 130 మందికి పైగా మహిళలకు వివిధ వైద్య పరీక్షలు, స్క్రీనింగ్ టెస్టులు, ఆరోగ్య సూచనలు అందించారు. శిబిరం ప్రారంభానికి ముందు డాక్టర్ టాన్య కుమార్తె డాక్టర్ ఎన్.ఉదయిని టాన్యా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్త్రీలు సమాజంలో సగభాగం కావడంతో, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అనివార్యమని అన్నారు. గృహపనులు, ఉద్యోగాలు, సామాజిక కార్యకలాపాలు అన్నీ భుజాలపై వేసుకున్న మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల ఆరోగ్యం క్షీణిస్తే కుటుంబం, సమాజం మొత్తం ప్రభావితమవుతుందని హెచ్చరించారు. మహిళలకు క్యాన్సర్ సంబంధిత అవగాహన, స్క్రీనింగ్ అవసరం ఎంతయినా ఉందన్నారు. గత 13 ఏళ్లుగా డాక్టర్ టాన్యా జయంతి సందర్భంగా బెతూన్ నర్సింగ్ హోమ్ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ టి. పురుషోత్తమరావు డాక్టర్ టాన్యా ప్రజా వైద్య సేవలను స్మరించారు. హెచ్‌సిజి- ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ ఆసుపత్రికు చెందిన రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రఘునందన్ మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ తదితర వ్యాధులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విశదీకరించారు. క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ సందీప్ ప్రకాష్, కృష్ణకుమారి, కళ్యాణి మాట్లాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూడాక్టర్ టాన్యా ప్రజా వైద్యురాలిగానే కాక ఐద్వా ఉద్యమంలోనూ ప్రముఖ పాత్ర పోషించిన దౌత్యవేత్త అని తెలిపారు. డాక్టర్ రంగారావు-టాన్యా స్థాపించిన బెతూన్ నర్సింగ్ హోమ్ మూడు తరాలుగా అత్యాధునిక వైద్యం తక్కువ ఖర్చుతో ప్రజలకు అందిస్తోందని కొనియాడారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు ఎస్‌కే నాగూర్‌బి, వై.మాలతి, జి.ఆదిలక్ష్మి, బి. రాజ్యలక్ష్మి, కే. రాజేశ్వరి, బి. పద్మ, అబ్బూరి బసవమ్మ, ఎ. రమణమ్మ, వై.డి. అమీరున్నిస్సా, ఎస్‌కే మస్తాన్‌బి తదితరులు పాల్గొన్నారు.

టాన్యాకు నివాళులర్పిస్తున్న వైద్యులు, సిబ్బంది

శరవేగంగా ఫార్మా రంగం అభివృద్ధి

డాక్టర్ ఆదిమూలపు సతీష్

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రపంచ వ్యాప్తంగా ఫార్మా రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని జార్జి ఫార్మసీ కళాశాల అధినేత డాక్టర్ ఆదిమూలపు సతీష్ పేర్కొన్నారు. ఆలోచనలతో పరిశోధనలు చేస్తూ ముందుకు సాగాలన్నారు. స్థానిక జార్జి ఫార్మసీ కళాశాలలో 'ఫార్మా క్వెస్ట్-2K25' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ సతీష్ మాట్లాడారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయ న్నారు. తమ కళాశాలలో చదువున్న విద్యార్థుల అభ్యున్నతి మాత్రమే తమకు ముఖ్యమన్నారు. విద్యార్థులకు ప్రయోజనం కలిగించే కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఆ కళాశాల డైరెక్టర్ డాక్టర్ స్టెల్లా సతీష్ మాట్లాడుతూ టెక్నికల్ ఈవెంట్స్‌లో పాల్గొనడం విద్యార్థులకు మరింత ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసన్నకుమార్ తదితరులు మాట్లాడారు. తమ తమ సందేశాలతో ఫార్మసీ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఈ ఫార్మాక్వెస్ట్‌లో వివిధ ఫార్మసీ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. డ్రగ్ పాంక్లూ ఈవెంట్‌లో మొదటి బహుమతిని గుంటూరులోని చెబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాల విద్యార్థులు దక్కించుకున్నారు. రెండో బహుమతిని జార్జి ఫార్మసీ విద్యార్థులు గెలుచుకున్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్

మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. మున్సిపాలిటీలోని పలువార్డుల్లో రోడ్లు, డ్రైనేజ్ పనులకు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తమ్మనేని సుజాత, మున్సిపల్ ఎఇ మాధవరావు, నాయకులు అచ్చాల రవి, పిల్లి కిరణ్ కుమార్ రెడ్డి, ఉండేలా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యటన

ప్రజాశక్తి-దర్శి

ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు అపరాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మోహన్‌రెడ్డి, కీటక శాస్త్రవేత డాక్టర్ సాంబశివరావు, బీడర్ శాస్త్రవేత శివారెడ్డి దర్శి, ముండ్లమూరు, పసుపుగల్లు, తిమ్మాయపాలెం, చలివేంద్రం, బోధనంపాడు, అబ్బాయిపాలెం గ్రామాలలో గురువారం పర్యటించారు. కార్యక్రమంలో స్థానిక కెవికె సమన్వ కర్త డాక్టర్ జి. రమేష్, అపరాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి2 పరిధిలో విద్యుత్ లైన్స్ మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8.30 నుండి 12.00 వరకు రామ్‌నగర్ 1వ లైన్ నుండి 8 లైన్ వరకు మరియు సౌత్ బైపాస్ రోడ్ సంఘమిత్ర హాస్పిటల్ నుండి పిఎల్‌ఆర్ కల్యాణ మండపము వరకు విద్యుత్ సరఫరా నిలిపేయనున్నట్లు టౌన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెవి.పాండురంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

- డి3 పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కర్నూలు రోడ్డు, మరం బజార్, అద్దంకి బస్టాండ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని టౌన్ విద్యుత్ డి.ఇ.ఇ. కె.వి.పి.రంగారావు తెలియజేశారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. గిద్దలూరు మండలం కొత్తకోట పంచాయతీలో శుక్రవారం రూ.6,03,47,000 అభివృద్ధి పనులను ప్రారంభించారు. భూగర్భ జలాలను పెంపొందించాలనే లక్ష్యంతో రూ.5 కోట్ల 13 లక్షలతో ఏర్పాటుచేసిన వాటర్ షెడ్లను, రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని, రూ.20.80 లక్షలతో విలేజ్ హెల్త్ కేర్ సెంటర్, రూ. 15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. సచివాలయ భవనంలో స్థానిక సర్పంచ్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు.

పోలీస్ కానిస్టేబుల్ శిక్షణకు సన్నాహాలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రకాశం జిల్లాలో పోలీసు కానిస్టేబుళ్ల శిక్షణా కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు శుక్రవారం ఉదయం ఒంగోలు కొత్త మామిడిపాలెంలోని జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (డి.పి.టి.సి) ను పరిశీలించారు. ఇటీవల ఎంపికైన ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన 193 మంది స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లు (యస్.సి.టి.పి.సి) ప్రకాశం జిల్లాకు కేటాయించబడ్డారు. వీరికి ఈ నెల 22 నుంచి శిక్షణా తరగతులు ప్రారంభం కానున్నాయి. జిల్లా ఎస్పీ ట్రైనింగ్ సెంటర్‌లోని పరిసరాలు, మౌలిక వసతులు, బ్యారక్‌లు, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్ తదితర విభాగాలను సమగ్రంగా పరిశీలించారు. శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్ మరియు ఇతర శిక్షణా కార్యక్రమాలకు వినియోగించే ప్రదేశాల్లో మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎఆర్ డిఎస్పీ కె. శ్రీనివాసరావు, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ వై.నాగరాజు, డిటిసి ఇన్స్పెక్టర్ వై.పాండురంగారావు, ఒంగోలు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణారెడ్డి, సురేష్, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

11.5 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

గంజాయి మరియు మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం మరియు సిబ్బంది కలసి మాదకద్రవ్యాలను గుర్తించే జాగిలం రాక్సీతో కలిసి పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సిల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఎర్నాకుళమ్ ఎక్స్‌ప్రెస్ లో పోలీసులు ఒంగోలు నుండి కావలి వరకు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తనిఖీలు చేపట్టారు. సుమారు 11.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అనిల్ కలో(27) తమేరా గ్రామం, సమస్తాపూర్ జిల్లా, ఒడిశా, శిరోత్ జగత్ (35), తమేరా గ్రామం, సమస్తాపూర్ జిల్లా, ఒడిశా అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం జి ఆర్ పి పోలీసులకు అప్పగించారు.

రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డీజే ట్రస్ట్, డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 14న ఉదయం 9 గంటలకు స్థానిక సంతపేట సాయిబాబా గుడిలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, వారి సతీమణి నాగ సత్యలత ప్రారంభిస్తారని పేర్కొన్నారు. శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకున్న వారికి తగిన మందులు, అవసరమైన వారికి కళ్లజోళ్లు కూడా ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ శిబిరానికి శిద్దా హనుమంతరావు సహకారం కూడా ఉంటుందన్నారు. ఈ కంటి వైద్యశిబిరాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు.

రక్తదానం చేస్తున్న సెయింట్ ఆన్స్ విద్యార్థులు

సెయింట్ ఆన్స్‌లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఫార్మసి కాలేజీలో ఉచిత రక్త దాన శిబిరం శుక్రవారం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. కళాశాల్లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సహకారంతో శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదాన శిబిరాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ వివి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్ల రక్తదానం మిన్నని అన్నారు. రక్తదానం ప్రాణ దానంతో సమానమని తెలిపారు. రక్తదానికి విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావటం అభినంద నీయమని అన్నారు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం దోహద పడుతుందని అన్నారు. 30 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. కార్యక్రమంలో చీరాల ఎరియా ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి డాక్టర్ యు తిరుమలరావు, కోఆర్డినేటర్ బి వినరు కుమార్ పాల్గొన్నారు.

రికార్డుల గది ప్రారంభిస్తున్న డిఎస్పి రామాంజనేయులు

పెండింగ్ కేసులు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలోని పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించాలని డిఎస్పి గోగినేని రామాంజనే యులు ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక పోలీసు స్టేషన్‌ను శుక్రవారం సందర్శించారు. తొలుత డిఎస్పి పోలీసు సిబ్బందిచే గౌరవ వందనం అందుకు న్నారు. పోలీసు సిబ్బంది సమస్యలు, స్టేషన్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. కేసుల పరిష్కారం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు. పర్చూరులో తరచూ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అందుకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని చెప్పారు. స్థానిక పిఎస్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. గ్రామాల్లో ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే, అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే వారిపై నిఘా పెంచి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. నూతనంగా మరమ్మత్తులు చేపట్టిన ఎస్ఐ గదిని ప్రారంభించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ మద్దినేని శేషగిరిరావు, స్టేషన్ ఎస్ఐ జివి చౌదరి, ఎఎస్ఐ సాంబశివరావు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అధికారులు

క్రీస్తు మార్గం అనుసరణీయం

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక ఎస్ఆర్ఇజిఎస్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మమస్ చెట్టును అందంగా అలంకరించారు. ఫాస్టర్ క్రీస్తు సందేశం వినిపించారు. నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించాలనే క్రీస్తు మార్గం అనుసరణీయమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జి శ్రీనివాసరావు, వెలుగు ఎపిఎం అనురాధ, ఉపాధి హామీ ఎపిఒ బులియ, ఉపాధి హామీ కార్యాలయ ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు సీసీలు, ఎంపిడిఒ కార్యాలయ సూపర్నెంట్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

పిర్యాదులు స్వీకరిస్తున్న ఎంఎల్ఎ ఆనందబాబు

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయం మీటింగ్ హాల్లో ప్రజా పరిష్కార వేదిక శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు నక్క ఆనందబాబు మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు ఇచ్చిన అర్జీలు స్వీకరించారు. వాటిని సంబంధిత శాఖ అధికారులకు పంపించి వేగంగా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలపై కూటమి ప్రభుత్వం అత్యంత కట్టుబాటుతో పనిచేస్తుందని, ప్రతి అర్జీపై పారదర్శకంగా సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, తహశీల్దారు బి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ కె నరసింహారావు పాల్గొన్నారు.

మార్టూరు : ప్రజల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, 24 గంటలు తన కార్యాలయం అందుబాటులో ఉంటుందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఓపికగా పరిశీలించిన ఆయన వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, రహదారులు, విద్యుత్, సాగునీరు ప్రతి విభాగంలో స్పష్టమైన కార్యాచరణ తయారు చేస్తున్నామని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎప్పుడైనా తన కార్యాలయంలో అర్జీలు నేరుగా ఇవ్వవచ్చని చెప్పారు. సమస్య పరిష్కరించేలా వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు.

వినతులు స్వీకరిస్తున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

చీరాల : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిం చేందుకు ప్రజా దర్బార్ ఎంతో ఉపయోగ పడుతుందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాదర్బార్ చేపట్టిందని అన్నారు. ప్రజలు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులకు ఆ సమస్యను సిఫార్సు చేస్తే పరిష్కరిస్తారని అన్నారు. ఆయన ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకోని అర్జీలు స్వీకరించారు. 177పైగా అర్జీలు రాగా ఇంటి స్థలం, ఇంటి నిర్మాణాల కోసం 140, పింఛన్ల కోసం 27, ఇతర సమస్యలపై 10 అర్జీలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొతవరపు జనార్ధనరావు, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సుబ్బయ్య, బిజెపి నాయకులు ముప్పల వెంకట రమణా రావు, టిడిపి మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, పట్ట ణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి నాగేంద్రమణి, గూడూరు శివరాం ప్రసాద్, ఉసురుపాటి సురేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

బాపట్ల : ప్రజల నుండి అందిన వినతులు వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక పరిష్కార విభాగం ఏర్పాటు చేశామని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సివిఎపి (పి4) కార్యాలయంలో ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) శుక్రవారం నిర్వహించి ప్రజల నుండి పిర్యాదులు, వినతులు స్వీకరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి సమస్యను స్వయంగా పరిశీలించి పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న చీరాల ఎమ్మెల్యే కొండయ్య

వినతులు స్వీకరిస్తున్న బాపట్ల ఎంఎల్ఎ నరేంద్ర వర్మ

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం సుభిక్షం

ప్రజాశక్తి - కర్లపాలెం

మండలం అభివృద్ధిలో భాగంగా రోడ్ల నిర్మాణంకు రూ.10 కోట్ల నిధులు విడుదలైనట్లు టిడిపి మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మకు సహకరించిన కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ తమ మండలానికి రూ.10 కోట్ల నిధులు తీసుకురావడం చాలా సంతోషదాయకమని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎక్కడ ఒక పార మట్టి కూడా పోయలేదని అన్నారు. బయట రాష్ట్రాలకు ఉద్యోగం నిమిత్తం వెళ్లి సొంత గ్రామాలకు పండగలకు రావడానికి సరైన బస్సులు లేక రోడ్లు సరిగా లేక నానా అవస్థలు పడ్డారని అన్నారు. గత ప్రభుత్వం కల్తీ మద్యానికి ఇచ్చిన మద్దతు అభివృద్ధి పనులపై చూపలేదని అన్నారు. తమ ప్రభుత్వం ముందు చూపుతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని

మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షులు ఏపూరి భూపతిరావు

రాబోయే తరాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రం ముందడుగులో ఉండాలని ఆలోచన చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జనసేన అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, ఉపాధ్యక్షుడు చిలకల సురేంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు మాడ శ్రీనివాసరావు, చింతాయపాలెం పిఎసి ఎస్ చైర్మన్ మద్దిబోయిన బుల్లయ్య, టిడిపి గ్రామ అధ్యక్షుడు వసంతరెడ్డి, చంద్ర షేకరరెడ్డి, పమిడి రవీంద్ర, చిట్టి బాబు, బాల శంకరరెడ్డి, తిరుమలరెడ్డి, ఉపసర్పంచ్ పఠాన్, ఎట్రా రేడంకరెడ్డి, చీరాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - నిజాంపట్నం

మండలంలోని ముత్తుపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో తల్లి లేదా తండ్రి లేని విద్యార్థులకు రిటైర్డ్ హెడ్‌మాస్టర్ కె సాంబశివరావు ఆర్థిక సహాయం అందించారు. పాఠశాల హెచ్ఎం కె వనజాక్షి అధ్యక్షతన తన వ్యక్తిగతంగా ఒక్కొక్క విద్యార్థికి రూ.2వేలు చొప్పున నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ తల్లి, దండ్రులను కోల్పోయిన విద్యార్థులకు ఇలాంటి మానవతా సహాయం ఎంతో ఆదరణ ఇస్తుందని అన్నారు. విద్యార్థులు తమ చదువుపై దృష్టి పెట్టి లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. రిటైర్డ్ హెడ్‌మాస్టర్ కె సాంబశివరావు మాట్లాడుతూ

ఆర్థిక సహాయం అందజేస్తున్న రిటైర్డు హెచ్ఎం

తల్లి, తండ్రి లేని విద్యార్థులకు తన వంతు ఆర్థిక సహాయం అందించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఎం పున్నారావు, కర్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు బస్టాండ్ సెంటర్లో ముందు వెలుతున్న లారీని తప్పించబోయి మోటార్ సైకిల్ అదుపు తప్పి లారీ ముందు టైరు కింద పడి యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. ఏల్చూరు గ్రామానికి చెందిన కొండి లక్ష్మి వెంకట ఆంజనేయులు (19) ఏల్చూరు నుండి తన మోటార్ సైకిల్‌పై అద్ద రోడ్డు వచ్చి తమ పశు వులకు కావలసిన మందులు కొనుగోలు చేసి తిరిగి ఏల్చూరు వెళ్లే క్రమంలో బస్టాండుకు దగ్గరలో తన ముందు సిమెంటు లోడుతో కోదాడ నుండి చెన్నై వెలుతున్న లారీని ఓవర్ టేక్ చేయబోయి మోటార్ సైకిల్ అదుపుతప్పడంతో లారీ ముందు టైర్ కింద పడిపోయాడు. దీంతో ఆంజనేయు లుకు పొట్ట భాగం చర్మం లేచిపోయి తీవ్ర గాయాలయ్యా యి. క్షతగాత్రున్ని 108 వాహనంలో నరసరావుపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. పోస్టు మార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆంజనేయులు తండ్రి ఇటీవలే మృతి చెందాడు. ఇప్పుడు తల్లి, తమ్ముడు మాత్రమే మిగిలారు. దీంతో ఎల్చూరులో విషాద ఛాయలు అలుముకున్నాయి. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ పట్టాభిరామయ్య పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అల్లుడిపై అత్త ఫిర్యాదు

ప్రజాశక్తి - చిన్నగంజాం

విడాకుల వివాదం నేపథ్యంలో తమ కూతురు, తమ కుటుంబంపై అల్లుడైన రాకేష్ తీవ్రంగా వేదిస్తున్నాడని ముద్దాయి అత్త శీలం పద్మ పిర్యాదు చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. మండలంలోని కడవకుదురుకు చెందిన శీలం పద్మ, శ్రీనివాసరావు దంపతులకు ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమార్తెను ముత్యాల రాకేష్ అనే వ్యక్తి ఇచ్చి పెళ్లి చేశారని తెలిపారు. అనంతరం కొన్ని రోజులు తరువాత ఇరువురి మధ్య మనస్పర్థలు రావడంతో చీరాల కోర్టులో విడాకుల ధరఖాస్తు చేసుకున్నట్లు పిర్యాదులో పేర్కొన్నారు. అప్పటి నుండి రాకేష్ తాగివచ్చి అప్పుడప్పుడు భార్య, అత్తను వేదిస్తున్నారని తెలిపారు. గత ఆదివారం మధ్యాహ్నం రాకేష్ తాగివచ్చి బూతులు తిడుతూ చంపుతానని బెదిరించినట్లు శుక్రవారం పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి
శనివారం 13 డిసెంబర్ 2025

ఎస్‌బిఐ పథకాలు ఉపయోగించుకోండి

అన్నదాత ఉత్సవ సభలో ఎస్‌బిఐ రిలేషన్స్ మేనేజర్ పివి సుబ్బారావు

మాట్లాడుతున్న ఎస్‌బిఐ మేనేజర్ పివి సుబ్బారావు

ప్రజాశక్తి - పంగులూరు

గ్రామీణ ప్రాంత రైతాంగం ఎస్‌బిఐ బ్యాంకు ఇచ్చే పలు అభివృద్ధి పథకాలు ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని ఎస్‌బిఐ ఆర్‌బిఓ ఒంగోలు రిలేషన్షిప్ మేనేజర్లు పివి సుబ్బారావు, ఎం రాజశేఖర్ సూచించారు. మండలంలోని కల్లంవారి పాలెంలో పంగులూరు ఎస్‌బిఐ బ్రాంచ్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాత ఉత్సవ్ కార్యక్రమంలో మాట్లాడారు. స్టేట్ బ్యాంకు ద్వారా రైతులకు పిఎంకెఎస్‌ఆర్, సూర్య ఘర్, ఫుడ్ ప్రాసెసింగ్, డైరీ, కోళ్ల ఫారాలు, ప్రమాద భీమా, సాధారణ భీమా వంటి పథకాలతో పాటు అనేక సబ్సిడీ రుణాలు అందజేస్తున్నామని చెప్పారు. రైతులకు అవసరమైన పథకాలు ఎంచుకొని పిల్లల చదువుతోపాటు వ్యవసాయానికి అవసరమైన అనేక పనులకు బ్యాంకు ద్వారా రుణాలు పొందవచ్చని చెప్పారు. రైతులు అధిక వడ్డీలకు వ్యవసాయం పెట్టుబడుల కోసం ప్రవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని చెప్పారు. నేరుగా బ్యాంకు మేనేజర్‌ను కలిసి విషయాలు తెలుసుకోవచ్చని చెప్పారు. రైతులకు సహకరించేందుకు ఎస్‌బిఐ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని అన్నారు. పంగులూరు ఎస్‌బిఐ మేనేజర్ జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే మంచి ఉపయోగమని చెప్పారు. మళ్లీ రుణాలు, సబ్సిడీ రుణాలు పొందటానికి అవకాశం ఉంటుందని చెప్పారు. మొండి బకాయిలుగా ఉన్న కొన్ని బకాయిలను సింగిల్ సెటిల్మెంట్ ద్వారా పరిష్కారం చేసుకోవాలని కోరారు. రైతులకు బ్యాంకు పట్ల, బ్యాంకు రుణాలు పట్ల అవగాహన కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బ్యాంకును ఉపయోగించుకొని రైతులు అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

చీరాల రైల్వే స్టేషన్లో సోదాచేస్తున్న పోలీసులు

గంజాయి చాక్లెట్లు పట్టివేత

ప్రజాశక్తి - చీరాల

గంజాయిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అనేక చర్యలు చేపడుతున్నప్పటికీ దానిని రవాణా చేసే నేరస్తులు మాత్రం కొత్త మార్గాలు ఎంచుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎస్‌బి సిఐ రాంబాబు మాట్లాడుతూ ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్, ఈగల్ టీం, లాండ్ ఆర్డర్ పోలీసుల సంయుక్తంగా రైల్వే స్టేషన్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. తమకు అందిన సమాచారం మేరకు పూరి, తిరపతి ఎక్స్‌ప్రెస్ జనరల్ బోగీలో అనుమానస్పద బ్యాగు గుర్తించామని అన్నారు. అందులో 72 గంజాయి చాక్లెట్ల అక్రమ రవాణా చేస్తున్నట్లు నిర్ధారించుకుని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే బ్యాగుకు సంబంధించిన వ్యక్తి ఎవరు అందుబాటులో లేరని అన్నారు. గంజాయి రవాణాకు పాల్పడిన క్రయ విక్రయాలు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షిస్తామని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గంజాయి రవాణా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే 112, 1972 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

మాట్లాడుతున్న శాస్త్రవేత్త కె ఉమామహేశ్వరరావు

రైతులకు ఉద్యాన శిక్షణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

అరటి తోటలో సిగటోక ఆకు మచ్చ తెగులు సోకిన తోటలో భూమిలోని తేమ ఆధారంగా డ్రిప్పుల ద్వారా నీటిని వదలాలని జేడి మామిడి ఉద్యాన పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె ఉమామహేశ్వరరావు అరటి సాగు రైతులకు సూచించారు. మండలంలోని తంగేడుమల్లిలో అరటి సాగు, మిర్చి సాగు పరిశీలించి రైతులకు శిక్షణ ఇచ్చారు. అరటి సాగులో పూత, గెలలు ఏర్పడే సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు. మిరపలో నల్ల తామర పురుగులు, ముడత (జెమినీ వైరస్) ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఖలీమ్ మాట్లాడుతూ అరటి రైతులకు ఒక హెక్టారుకు రూ.42 వేలు సబ్సిడీ రూపంలో ఉద్యాన శాఖ అందిస్తున్నట్లు తెలిపారు. అరటి గెలలు ఏర్పడ్డాక రైతులకు ఉద్యాన శాఖ తరపున ఫ్రూట్ కవర్స్ అనే స్కీం ద్వారా గెలలకు కవర్లు వేసుకుంటే ఒక హెక్టారుకు రూ.25వేల సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి బి హనుమంత్ నాయక్, సర్పంచి మర్లపాటి రంగనాథ బాబు, విఆర్ఒ, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించటమే ప్రభుత్వ లక్ష్యం

జాబ్ మేళాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించటమే లక్ష్యంగా కృషి చేస్తూ జాబ్ మేళా ఏర్పాటు చేసి ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలకు జాబ్ మేళా ఎంతో కీలకమని అన్నారు. నిరుద్యోగులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలు పొందటం అభినందనీయమని అన్నారు. గతంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా 1,037 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించగలిగామని గుర్తు చేశారు. ఈ మేళాకు 17 కంపెనీలు హాజరు కాగా యువతకు వివిధ విభాగాల్లో నియామకాలు చేపట్టాయని అన్నారు. ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న 700 మందిపైగా నిరుద్యోగ యువతీ, యువకులు ఇంటర్వ్యూలకు హాజరు కావటంతో విశేషం స్పందన లభించిందని తెలిపారు. యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా అనేక మందికి ఉద్యోగాలు లభిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, ఎఎంసి చైర్మన్ కొతరపు జనార్ధనరావు, తెలుగుదేశం సీనియర్ నాయకులు గుదంటి చంద్రమౌళి, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ సుబ్బయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న బాపట్ల పట్టణ సిఐ రాంబాబు

ప్రజాశక్తి - బాపట్ల

గూగుల్ యాప్‌లో విద్యతో పాటు విద్యార్థులను వక్ర మార్గాన్ని పట్టించే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ రాంబాబు సూచించారు. బాపట్ల వ్యవసాయ కళాశాల్లో అగ్రిదీక్ష హాలులో శుక్రవారం జరిగిన సైబర్ క్రైంపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చిన్న చిన్న సౌకర్యాల కోసం, ఆర్థిక అవసరం ఏర్పడినపుడు లోన్ యాప్‌లను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఒక్కసారి లోన్ యాప్ ద్వారా డబ్బు అప్పుగా తీసుకుంటే హాకర్ల వలలో ఇరుక్కున్నట్లేనని అన్నారు. తీసుకున్న అప్పు తిరిగి సకాలంలో చెల్లించినా హాకర్లు అంత త్వరగా వదిలిపెట్టరని అన్నారు. రుణ బకాయిలున్నట్లు బెదిరింపులకు దిగుతారని అన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ద్వారా వారి చిత్రాలు మార్ఫింగ్ చేసి మానసిక హింసకు గురి చేస్తారని అన్నారు. మేట్రిమోనియల్ యాప్, గేమింగ్ యాప్, వర్క్ ఫ్రం హోమ్ యాప్ ఇలా అనధికార యాప్‌లు అనేకం ఆకర్షితులను చేస్తాయని, ఆ విధమైన యాప్‌లు విద్యార్థుల వ్యక్తిగత సమాచారాన్ని హాక్ చేసి మోసాలకు పాల్పడతాయని అన్నారు. హాకర్ నెంబర్ బ్లాక్ చెయ్యడమో లేదా తన మొబైల్‌ను బ్లాక్ చెయ్యడమో చెయ్యాలని సూచించారు. డిప్రెషన్‌కు గురికి కాకుండా వెంటనే పోలీసుకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. తన అధికారిక నెంబర్ 94407 96171కు ఫోన్ చేసి భద్రత పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ అసోసియేట్ డీన్ ప్రసూనరాణి పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

వక్తృత్వ పోటీల విజేతలతో రోటరీ ప్రతినిధులు

ప్రజాశక్తి - చీరాల

రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్తంగా రోటరీ సామాజిక భవనంలో జరుతున్న యువజన వారోత్సవాల్లో భాగంగా వివిధ పాఠశాలల నుంచి 32 మంది విద్యార్థులు వక్తృత్వ పోటీల్లో పాల్గొన్నారు. న్యాయనిర్ణేత లుగా వలివేటి మురళీకృష్ణ, వడలి రాధాకృష్ణ, ఎ నాగ వీర భద్రాచారి వ్యవహరించారు. విజేతలైన విద్యార్థుల ను అభినందించారు. వారోత్సవాల ముగింపు రోజు బహుమతులు అందజేస్తామని తెలిపారు. రోటరీ ప్రతినిధులు జాలాది కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, ఎంవి రామారావు, డాక్టర్ ఐ బాబూరావు, ఎస్‌వి స్వామి, డివి సురేష్, పుల్లయ్యనాయుడు, బి హేమంత్ కుమార్, వీరాంజనేయులు, గుద్దంటి రమేష్, శివాంజనేయ ప్రసాద్, సుభాషిణి, రామలక్ష్మి పాల్గొన్నారు.

ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న ఆనందబాబు

ప్రమాద స్థలంలో ఎమ్మెల్యే పరిశీలన

ప్రజాశక్తి - కొల్లూరు

కొబ్బరికాయ లోడుతో వెళ్తున్న టాటా ఎసి బోల్తా పడి ముగ్గురు వ్యక్తులు చనిపోగా, ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని దోనేపూడి, కోటిపల్లి గ్రామాల మధ్య శుక్రవారం జరిగింది. ఈ టాటా ఎసిలో ఏడుగురు వ్యక్తులు ఆ సమయంలో ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాద సమాచారం తెలుసుకున్న శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదంలో మృతి చెందిన చింతమోటుకు చెందిన కాట్రగడ్డ కాంతారావు (48), పెసర్లంక శ్రీనివాసరావు (55), వెల్లటూరుకు చెందిన షేక్ ఇస్మాయిల్ (55), తీవ్రంగా గాయపడిన గణేష్, సమ్మిటి పోతురాజు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ధైర్యం చప్పారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు.

నిత్యవసరాలు పంపిణీ చేస్తున్న విజయమ్మ

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

దివ్యాంగులకు సహాయం అందించటం ప్రతి ఒక్కరి బాధ్యతని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ అన్నారు. వెదుళ్లపల్లి చల్లా రామయ్య వికలాంగుల కాలనీలో వికలాంగులకు క్రిస్టమస్ పండుగ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన రిలైబుల్ ట్రస్ట్ సహకారంతో నిత్యావసర సరుకుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పేదలు, దివ్యాంగులు, ఇతర వ్యాధిగ్రస్తులకు సహకారం అందిస్తే పేదరికం అరికట్టవచ్చని తెలిపారు. రిలైబుల్ ట్రస్ట్ ట్రస్టీ తుపాకుల రవి సత్యానందం దివ్యంగులకు నెలకు సరిపడు నిత్యాసరాలు 400 మందికి అందజేయడం ఎంతో సంతోషదాయకంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో వికలాంగుల నాయకుడు చల్లా రామయ్య, వికలాంగులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి అశోక్‌కుమార్

వైసిపి నాయకులు శింగయ్యకు నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని కాకానిపాలెం చెందిన వైసీపీ నాయకులు నరిశెట్టి అనిల్ తండ్రి నరిశెట్టి సింగయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి ఇన్‌ఛార్జి చింతలపూడి అశోక్ కుమార్ ఆయన ఇంటికి వెళ్లి శింగయ్య మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కవి సమ్మేళనం

ప్రజాశక్తి - ఇంకొల్లు

ప్రముఖ గజల్ గాయకులు ముమ్మారు ప్రపంచ గిన్నీస్ రికార్డుల గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్ నిర్వహణలో ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు 2026 జనవరి 3, 4, 5 తేదీల్లో గుంటూరులో జరుగనున్నాయని, తెలుగు మహాసభల కార్యక్రమాల్లో 'కవిసమ్మేళనం' నిర్వహిస్తున్నారని ఆంధ్ర సారస్వత పరిషత్తు జిల్లా సంచాలకులు పిడపర్తి పేరిరెడ్డి తెలిపారు.

మాజీ సైనికులు ఆదర్శప్రాయులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధికి మారుపేరుగా ఉన్న మాజీ సైనికులు నేటి సమాజానికి ఆదర్శప్రాయులని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువుల పింఛన్ తదితర సమస్యల పరిష్కారం కోసం స్పర్శ కార్యక్రమం శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ నిర్వహించింది. ఢిల్లీ, సికింద్రాబాద్ నుంచి జిల్లాకు వచ్చిన సైనిక సంక్షేమ బోర్డు, సైనిక సంక్షేమ శాఖ అధికారులు సంయుక్తంగా మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అర్జీదారుల నుంచి లిఖిత పూర్వకంగా వినతి పత్రాలు స్వీకరించారు. కొన్నేళ్లుగా ఇబ్బందులు పడుతున్న మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువుల సమస్యలను అధికారులు అక్కడికక్కడే పరిష్కరించారు.

తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి విశేష సేవలందించిన మాజీ సైనికులు జీవించినంత కాలం దేశ సైనికులుగా గుర్తించి, గౌరవించాలని కలెక్టర్ చెప్పారు. దేశానికి సేవ చేయడంలో మాజీ సైనికులు ప్రధాన పాత్ర పోషించారని ప్రశంసించారు. మీ కుటుంబాలు ఆదర్శప్రాయమని, సాహసోపేతమైన కుటుంబాలుగా అభివర్ణించారు. మీ పిల్లల ప్రాణాలను పణంగా పెట్టి దేశ సైన్యంలోకి విడిచి పెడుతున్నారని ప్రత్యేకంగా అభినందించారు. అలాంటి మాజీ సైనికుల కుటుంబాల బాధ్యత తనపై ఉందన్నారు. జిల్లా సైనికుల సంక్షేమ బోర్డు చైర్మన్‌గా తానుండడం చాలా గర్వంగా ఉందన్నారు. ఆర్మీ ఫ్లాగ్ డే సందర్భంగా బాపట్ల జిల్లాలో రూ.17 లక్షలను విరాళాలుగా సేకరించి రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిచామన్నారు. మాజీ సైనికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్పర్శ కార్యక్రమం ద్వారా మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువులకు నేరుగా బ్యాంకు ఖాతాలకు పింఛను చేరుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి స్పర్శ అవగాహన, పింఛన్ పరిష్కారానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు.

అమర వీరుల కుటుంబాలపై సైనిక సంక్షేమ బోర్డు ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ, బోర్డు డైరెక్టర్, బ్రిగేడియర్, విశిష్ట సేవ పతకం గ్రహీత వి వెంకట్ రెడ్డి తెలిపారు. స్పర్శ కార్యక్రమంపై అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మాజీ సైనికుల కోసం కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్ కుమార్

మాజీ సైనికులు, మాజీ సైనికుల కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి కల్పిస్తూ యానిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. డిజిటల్ ఇండియా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఢిల్లీ సైనిక సంక్షేమ బోర్డు ప్రతినిధి శ్రీవాత్సవ స్పష్టం చేశారు. మాజీ సైనికుల సంక్షేమ కార్యక్రమాలు వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తున్నామన్నారు. మాజీ సైనికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమం అధికారి గుణశీల, సికింద్రాబాద్ బోర్డు నుంచి సుబ్రహ్మణ్యం, ఆర్డీవో పి గ్లోరియా, మాజీ లెఫ్ట్ నంట్ కల్నల్ రహీం, మాజీ లెఫ్ట్ నంట్ కల్నల్ హనుమంతరావు, పర్యవేక్షకులు ఆనందరావు, మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు సంతృప్తి స్థాయిలో అందించాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ వి వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వ సేవలు సంతృప్తి స్థాయిలో ప్రజలకు అందించే బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ సేవలు సంతృప్తిపై వివిధ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న అంశాలపై అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ చెప్పారు. ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినందున అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రస్తుతం చెరుకుపల్లి మండలం గుడవల్లి గ్రామం రైతు సేవ కేంద్రంలో ధాన్యం సేకరణ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 7,012 మంది రైతుల నుంచి 29,416.44 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. నిజాంపట్నం మండలంలో 1,226 గోనె సంచులు మాత్రమే ఉండడంపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రతి ఆర్ఎస్‌కెలో కనీసం ఐదు వేల గోనె సంచులు ఉంచాలని, ప్రతి కేంద్రానికి కనీసం ఐదు వాహనాలను అనుసంధానించాలన్నారు. ఇదే క్రమంలో జిల్లావ్యాప్తంగా అన్ని ఆర్ఎస్‌కె లలో గోనె సంచులు, వాహనాలు అందుబాటులో ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలుపై ట్రక్ షీట్ నిక్షిప్తం చేయాలన్నారు. కొనుగోలు ప్రక్రియ మరింత వేగంగా చేపట్టాలన్నారు. క్రమశిక్షణతో పని చేసేవారే ఉండాలన్నారు. ఐవిఆర్ఎస్ పోర్టల్ నుంచి రైతులకు ఫోన్ కాల్స్ వస్తున్నందున అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్

ప్రభుత్వ సేవలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

పథకం పంపిణీలో అన్ని జిల్లాలకు ర్యాంకింగ్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లా అన్నింటిలోనూ ప్రథమ స్థానంలో నిలవాలని ఆదేశించారు. ఏపీఎస్ఆర్టీసీ సేవలపై ప్రజలలో సంతృప్తి స్థాయి మరింత పెరగాలని కలెక్టర్ చెప్పారు. ప్రయాణికులతో సిబ్బంది వ్యవహరించే తీరు, ప్రవర్తన బాగుండాలన్నారు. ఇందు కోసం ఆర్టీసీ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహణ బాగుండాలని, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం సమర్థంగా నిర్వహించాలన్నారు. భూముల రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రేషన్ శాఖ నుంచి డిజిటల్ సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. రిజిస్ట్రేషన్ శాఖలో సేవలన్ని డిజిటల్ సేవలుగా ప్రజల ముందుకు వచ్చాయని, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంటరీ ప్రక్రియ సులభతరంగా మారిందన్నారు. అనధికారిక చెల్లింపులు, డబ్బుల వసూలు వంటి వాటిని ప్రభుత్వం అరికట్టేందుకు నూతన విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. అగ్నిమాపక సేవలు సులభతరం అయ్యాయని కలెక్టర్ తెలిపారు. అవినీతిని అరికట్టడానికి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాల జారీపై ఐవిఆర్ఎస్‌లో ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభమవుతుందన్నారు. ప్రజల సంతృప్తి స్థాయి ఆధారంగా చర్యలు ఉంటాయన్నారు. మాజీ సైనికులకు నివాస స్థలాల పంపిణీ, పింఛన్ ప్రక్రియకు ధ్రువీకరణ పత్రాల జారీ, ఇంటి పన్ను రాయితీ వంటి పనులన్నిటిపై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. రవాణా శాఖలో వాహనాల నమోదు, పన్నుల చెల్లింపులు, లైసెన్సుల జారీపై ప్రజల సంతృప్తి అభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. సారథి పోర్టల్ లో సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. అటవీశాఖ ద్వారా పర్యాటకులకు అందుతున్న సేవలపై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. క్రీడా ప్రాధికార సంస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై ప్రజాభిప్రాయం, స్పందన తెలుసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ సమావేశంలో సిపిఓ షాలేం రాజు, డీఎస్ఓ జమీర్ బాషా, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీలక్ష్మి, డిటిఓ పరందామరెడ్డి, డిపిఓ ప్రభాకరరావు, సెర్ప్ డిపిఎం యు సుబ్బారావు, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి వైపు అడుగులు

మంజూరవుతున్న నిధులు రూ.3,191 కోట్లతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో పలు అభివృద్ధి పనుల అమలు కోసం వడివడిగా అడుగులు పడుతున్నాయి. జిల్లా ఏర్పడి మూడున్నరేళ్ల గడిచినా చెప్పుకోతగ్గ అభివృద్ధికి నోచుకోలేదు. గత ప్రభుత్వ హయాంలో ఏ పని మొదలు పెట్టినా సక్రమంగా నిధులు మంజూరు కాక, బిల్లులు కాక పనులు ముందుకు సాగిన పరిస్థితి లేదు. ప్రస్తుతం కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అవుతున్న క్రమంలో జిల్లాలో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులు, రహదార్ల నిర్మాణ పనులు పూర్తి కానున్నాయి. ప్రస్తుతం జిల్లాలో రూ.3,191 కోట్లతో పలు ప్రాజెక్టుల నిర్మాణాలు జరుగుతున్నాయి. బాపట్ల జిల్లా రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉండడం కలిసొచ్చే అంశం. సముద్రతీరంలో పలు పర్యాటక ప్రాజెక్టులు, రీసార్టులతో పాటు, జాతీయ రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయి. జిల్లా నుంచి హైదరాబాదు, బెంగళూరు, చెన్నై, కోల్‌కత్తా జాతీయ రహదారులను కలుపుతూ సువిశాలమైన రహదారులు రూపుదిద్దుకుంటున్నాయి. ఈ రహదారుల నిర్మాణం ద్వారా జిల్లా ప్రముఖ పర్యాటక ప్రాంతంగా రూపొందనుంది. జిల్లాలో ప్రస్తుతం చేపట్టిన 9 ప్రాజెక్టుల నిర్మాణాలు త్వరగా పూర్తిచేస్తే జిల్లా అభివృద్ధితోపాటు పర్యాటక పరంగా బాపట్ల జిల్లా విరాజిల్లనుంది.

వాడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు రూ.796.93 కోట్లతో నిర్మిస్తున్న 167-ఎ జాతీయ రహదారి పనులు తుది దశకు చేరాయి. చీరాల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తి చేయాల్సి ఉంది. పర్చూరు పరిధిలో పొలాల వద్ద బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంది. చీరాల వాడరేవు బీచ్ వద్ద జాతీయ రహదారి నిర్మాణం ముగుస్తున్నందున పర్యాటకులకు సుందరంగా దర్శనమిచ్చేలా పార్క్ నిర్మాణం జరపనున్నారు. జిల్లా పరిధి ఉన్న 35 కిలోమీటర్ల రహదారికి ఇరువైపులా 5,500 మొక్కలు నాటనున్నారు. బెంగళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి 544-జి నిర్మాణ పనులు రూ.458.65 కోట్లతో జరుగుతున్నాయి. బాపట్ల జిల్లా నుంచే ఈ రహదారి వెళ్తుంది. రూ.1,700 కోట్లతో గుంటూరు- నిజాంపట్నం జాతీయ రహదారి పనులు చేపట్టవలసి ఉంది. రూ.9.75 కోట్లతో రేపల్లె-నిజాంపట్నం రాష్ట్రీయ రహదారి నిర్మాణం జరుగుతుంది. జిల్లాలోని నిడుబ్రోలు-చందోలు రాష్ట్రీయ రహదారి విస్తరణ పనులు రూ.8.91 కోట్లతో జరుగుతున్నాయి. నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇక్కడ నిర్మాణం జరుగుతున్న జట్టి వలన మత్స్యకారులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. నిజాంపట్నం దిండి వద్ద ఇంటిగ్రేటెడ్ ఆక్వా

వాడరేవు - పిడుగురాళ్ల 167-ఎ జాతీయ రహదారి

పార్కు కోసం 108.36 ఎకరాలు కేటాయించగా, ప్రస్తుతం 84.4 ఎకరాలలో నిర్మాణానికి భూమి చదును చేస్తున్నారు. బాపట్ల సూర్యలంక వద్ద స్వదేశీ దర్శన్ పేరుతో రూ.97.52 కోట్లతో పర్యాటక రంగం అభివృద్ధికి పనులు మొదలయ్యాయి. ఇందులో భాగంగా ఆదర్శనగర్ కాల్వలో హౌస్ బోట్ ప్రాజెక్టును సూర్యలంక వద్ద ఏర్పాటు చేస్తున్నారు. హరిత రిసార్ట్స్ వద్ద రూ.7.50 కోట్ల నిధులతో అధునాతన హంగులతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇక్కడ కొత్తగా స్విమ్మింగ్ పూల్, 10 కాటేజీల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. చీరాలలో రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వీటితో పాటు పలు అభివృద్ధి పనుల కోసం జిల్లాలోని పలు ప్రాంతాల్లో భూమి కేటాయింపులు జరపనున్నారు. వీటి ద్వారా మరిన్ని పనులు చేపట్టే అవకాశం లభిస్తుంది. సముద్రతీర ప్రాంతంలోని నిజాంపట్నం మండలంలో రాడార్ కేంద్ర నిర్మాణానికి 1.50 ఎకరాల భూమి కేటాయిస్తున్నారు. నిడ్ క్యాప్ ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడానికి బయోమాస్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు మార్టూరులో 100 ఎకరాల భూమి కేటాయింపులు జరగనున్నాయి. జిల్లా కేంద్రంలో హెలీ ప్యాడ్ ఏర్పాటు చేయడానికి 10 ఎకరాల భూమి కేటాయిస్తున్నారు. గ్రామీణ ఉపాధి శిక్షణ కేంద్రానికి భూమి కేటాయిస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనానికి ఇప్పటికే 57.13 ఎకరాల భూమి కేటాయించారు. నిధులు మంజూరు కావాల్సిఉంది. జిల్లా కోర్టు భవనాలకు 10 ఎకరాలు, బీసీ భవనానికి రెండు ఎకరాలు, ఎస్టీ భవనానికి రెండు ఎకరాల భూమి, డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ కోసం ఐదు ఎకరాలు, జిల్లాలో 54 ప్రాంతాలలో హెల్త్ వెల్నెస్ సెంటర్ల నిర్మాణానికి భూమి గుర్తించనున్నారు. వీటన్నిటికీ త్వరితంగా నిధులు మంజూరయితే రానున్న కొద్ది రోజుల్లోనే జిల్లా అభివృద్ధిలో ముందుకు సాగుతుంది.

రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పత్తి పంటను కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవడానికి సిఎం యాప్‌లో రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పత్తి పంట సేకరణకు ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందన్నారు. జిల్లాలోని పత్తి రైతులు గుంటూరు లేదా పల్నాడు జిల్లాలలో తమ పత్తి పంటను అమ్ముకోవచ్చన్నారు. ఇందుకోసం రైతులు ముందస్తుగా సి ఎం యాప్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. జిల్లాలో పది మండలాలలో పత్తి పంట సాగులో ఉందన్నారు. పత్తి అమ్ముకోదలిచిన రైతులు ముందుగా సీఎం యాప్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. తదుపరి కపాస్ కిసాన్ యాప్‌లో తమకు ఇష్టమైన పత్తి కొనుగోలు కేంద్రం, ఏ తేదీలో సంబంధిత కేంద్రానికి తమ పత్తిని తీసుకువెళ్లాలో రైతులు ఎంచుకోవాలని తెలిపారు. జిల్లాలోని పత్తి రైతులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

జిల్లా కలెక్టర్
డాక్టర్ వి వినోద్ కుమార్